Reg No. 1118

విడిపత్రిక ఒకఅణా.

యునైటెడ్ కెమికల్ డైమండ్ వర్క్స్.
ప్యాక్టరీ మధురరోడ్డు తిరుచినాపల్లి
కార్యాలయము 129 సిద్దబజారు తిరుచినాపల్లి.
చంద్రా క్వాలిటి వజ్రములు
ఉచ్చరణములకు ప్రసిద్ధి చెందినవి
అన్నివూళ్లలో షరాబువ్యాపారులవద్ద దొరకును
నమ్మకమైన బీర్ లాట్టు
మోతి R. శ్రీరాములు శెట్టి M.S. కృష్ణమూర్తి శెట్టి
ప్రొప్రయిటర్లు
N. ఆదినారాయణ శెట్టి N. రంగరాజులు నాయుడు

ఆంధ్రపత్రిక

3160389

Founder : K. NAGESWARA ROW

VOL 31. THE ANDHRA PATRIKA MADRAS, WEDNESDAY, 2-8-1944 No 105

షి రా జ్
ఫౌంటన్ యింక్-సారము. ఫౌంటెన్ పెన్ సిరా ఖర్చులలో 2/3 వంతులు ఆదాచేయును. 5 అణాల స్టాంపులు పంపువారికి మాదిరి సిరా పంపబడును.
వ్యాపారస్థులు వ్రాసికొన గోరెదము.
సోల్ యేజంట్లు:—వి. డబ్ల్యు. గోఖేల్,
147, గాంధినగర్, బెంగుళూరు సిటీ.

హరిజనులకు గాంధిజీ అభయం

'మేము సంపాదించే స్వాతంత్ర్యం మీకూనూ!

అంబేద్కర్ అనుచరుల రాయబారానికి మహాత్ముని జవాబు

(స్వకీయవిలేఖరి)

పంచగని, జూలై 31: "పాకిస్తాన్ అంగీకరించి ముస్లింలకోర్కె దీర్చారు, ఇక మామాటేం చెప్పారు" అని డా॥ బండిసోదెగారి ఆస్థానాన వచ్చిన ఒక హరిజన రాయబారవర్గంవారు మహాత్ముణ్ణి ఇవాళ అడిగారు.

"స్వజనులైన హిందువులకన్న ప్రత్యేకంగానూ ఖండితంగానూ ఏర్పాట్లు హరిజనులకుఅవసరంలేదు. మేం సంపాదించేస్వాతంత్ర్యం మీకోసం మాకోసం గూడా"అని మహాత్ముడువాళ్లకు సమాధానం చెప్పాడు.

రాయబారవర్గంలో పంచగని పురపాలక సంఘసభ్యుడు, మహాబలేశ్వరపేట నిమ్నజాతుల సంఘ అధ్యక్షుడైన డా॥ బండిసోదె, పోన్‌లాల్ శ్రీగణేశ్ చందేరియా (కుప్పవాడు) కౌసుద్దె (పురపాలక సంఘసభ్యుడు) శ్రీమతి సుమనాబాయి బండిసోడె, మరి 5 గురు డా॥ అంబేద్కర్ భక్తులైన వీరంతా భావి ప్రజారాజ్యంలో తమస్థితిగూర్చి అనుమానాలు తెలిపారు. వారికి మహాత్ముడు ఈ విధంగా వచ్చజెప్పాడు. కాంగ్రెసు మంత్రులు అధికారంలో వున్నపుడు దేవాలయ ప్రవేశానికి, రాజకీయంగానూ, ఆర్థికంగానూ హరిజనులను పైకి తీసుకురావటానికి ఎంతో కృషిచేశారు. ఇంకా ఎంతో చేద్దామనుకున్నారు కాని ఇంతలో వాళ్లు రాజీనామా నిచ్చివెయ్యవలసి వచ్చింది. మీపై అదుపుపెట్టరాని ఆలయంలో నేను ప్రవేశించనని మీకు విన్నవిస్తున్నా. మీ హక్కులకోసం నేను బ్రతికివున్నాన్నీళ్లు పోరాడతాను.

వర్ణాశ్రమధర్మంలో మీకు విశ్వాసం వున్నదా అని ఒకరడగ్గా "నాకున్నదా అని వుంది. అయితే హరిజనాభ్యుదయానికి నా జీవితాన్ని అంకితం చేశాను" అని మహాత్ముడు అన్నాడు.



రాజాజీ కృషి అమోఘమైనది

'న్యూస్‌క్రానికల్' వ్యాఖ్య

లండన్, జూలై 31: హిందూ ముస్లిం నాయకుల సామరస్యంకొరకై శ్రీ రాజగోపాలాచారిగారు చేసినకృషిని అభినందిస్తూ కామన్స్ ఇండియా చర్చపై 'న్యూస్ క్రానికల్' ఇలా వ్యాఖ్యానించింది: "కామన్స్ ఇండియా చర్చలు పలుమారు భారతరాజకీయ వాదులకు అమితంగా ఆశాభంగాన్ని కలిగించినవి. యథాప్రకారం ప్రభుత్వవైఖరిలో 'మార్పులేదు' అని ఎమెరీ ప్రకటించడంతో గతివారం చర్చ ఫలితంకూడా అంతే అయినది. అట్లని భారత రాజకీయ నాయకులు కదలక మెదలక వుండిపోరాదు. వారి ఏకీభావమే ప్రతిష్టంభనా పరిష్కారానికి మార్గం. కాంగ్రెస్ ముస్లింలీగులకు మధ్యవర్తిగా శ్రీ రాజగోపాలాచారిగారు అమోఘంగా కృషిజేశారు. జిన్నా గాంధిని బొంబాయిలో కలుసుకోడానికి అంగీకరించారు. ఇది శుభసూచకం. ముందటికి దీనిని ముఖ్యమైన ప్రాతిపదికగా ఎంచదనును."

సింధుమంత్రులకుమరి కొంతకాలంఆయుస్సు

లీగుమంత్రివర్గాల పరిపాలన

లాహోరు, జూలై 31: ముస్లింలీగు కార్యసంఘంవారు ఇవాళ సమావేశమై ముస్లింలీగు మంత్రివర్గాల పరిపాలనను గూర్చి చర్చించారు. ముఖ్యంగా సింధు వ్యవహారాలు ఎక్కువగా ఆలోచించారు. మధ్యాహ్నం భోజనాలయ్యాక సింధు ప్రధాని హిదాయతుల్లా హాజరయ్యాడు. సింధులో ఉభయపక్షాలవాదాలు విని మరికొంతకాలం సర్దుకుపొండిఅని జిన్నాగారు హిత విచ్చారట. ఖుర్రోగారుగూడా తన వాదం చెప్పకున్నారు.

లాహోరు, జూలై 31: ముస్లింలీగు కార్యసంఘ సమావేశం ముగిసింది. సభ అయిపోయాక కార్యసంఘ సభ్యులు చాలామంది గాంధీ-జిన్నా సమావేశం సఫలమౌతుందని ఆశ వెలిబుచ్చారు. "మే మతాగాంధీ జిన్నా సమావేశంపై కొండంత ఆశ పెట్టుకున్నాం" అని సర్దార్ ఔరంగజేబ్ ఖాన్ గారన్నారు. కాంగ్రెసు-లీగు పరిష్కారానికి అవకాశాలు మెండుగా వున్నాయని సర్దార్ అబ్దుల్ సత్తార్ గారన్నారు. భిన్నాభిప్రాయాలపట్టి సాగదియ్యటంకన్న ఉభయులకు అనుకూలంగా వున్న విషయాల సమరసంగా చర్చించటం మంచిదనీ ఇప్పుడు రాజీఅయితే వుండే లాభం ఎనలేనిదనీ ఇంకోసభ్యుడన్నాడు.

జిన్నా కార్యక్రమం

లాహోరు, జూలై 31: ఆగస్టు 5 వతేదీన జిన్నాగారు బొంబాయి వెడతారు. మధ్యన భోపాల్‌లో ఒకరోజు ఆగవచ్చు.

రెక్కలబాంబుల ప్రయోగంలో మార్పు

జర్మన్ల నూత్న తంత్రం

లండన్, జూలై 31: దక్షిణ ఇంగ్లండుపై రెక్కల బాంబులను విపరదంలో పడ్డతులను జర్మనులు మారుస్తున్నారు. వేర్వేరు ప్రదేశములనుండి ఒకే సారి రెక్కల బాంబులను వరసవరసనే ప్రయోగిస్తారు. ఇందువల్ల విమాన ప్రతిఘటన శతఘ్నులకు ఇతరరక్షణ సాధనలకు మరికొంతపని కలుగుతున్నది. ఐనప్పటికీ, ఇదివరకటివలెనే వాటి చర్యలు జయప్రదమవుతున్నవి.

గాంధి-జిన్నాసమావేశం:ముస్లింపత్రికలసంతసం

'ప్రజానిర్ణయం' పద్ధతికి ముస్లిం లీగ్ ప్రాతికూల్యం

(స్వకీయ విలేఖరి)

లాహోరు, జూలై 31:

మతపరిష్కారానికి డా॥ ముఖర్జీ రాయబారాలు సాగించినప్పుడు కొంచెమించుమించు సి. ఆర్. పరిష్కారం లాంటిదే జిన్నాగారు అందజేశారని రాజా మహేశ్వరదయాళ్ చెప్పిన మాటలో ఎంతమాత్రం నిజం లేదని జిన్నాగారు నాతో చెప్పారు.

ముఖర్జీ గారికిగాని మరెవ్వరికిగాని వారెప్పుడూ ఏ పరిష్కార ప్రణాళికను ఇచ్చిన పాపాన పోలేదని జిన్నాగారు నాతో ఖండితంగా చెప్పారు. గాంధీ జిన్నా సమావేశ వార్తకు ముస్లిం పత్రికలన్నీ సంతోష భరితమైనవి. పెద్దపెద్ద శీర్షికలతో ముందు పేజీలో ఈవార్తను ప్రకటించినవి. గాంధి-జిన్నా లేఖలను ప్రస్ఫుటంగా ప్రకటించినయ్.

సరిహద్దు నిర్ణయ సంఘానికి లీగువర్గాల వారు ఒప్పుకుంటున్నారు గాని ప్రజానిర్ణయమాట చెప్పేవరికి 'సనేమిరా' అంటున్నారు. జాతీయ ప్రభుత్వం మాట యెత్తితే లీగువారి బొంబాయి తీర్మానం చూసుకోమంటున్నారు. అన్ని పార్టీలవారు బ్రిటిషు ప్రభుత్వం వారితో సహా పాకిస్తాన్‌ను అంగీకరిస్తే కొన్ని రక్షణలతో జాతీయ ప్రభుత్వంలో లీగు ప్రవేశిస్తుంది అని ఆ తీర్మానపు నిగ్గు.

సింధు రాష్ట్రభూ పరివర్తన చట్టము

హిందువులకు నష్టదాయకము

కరాచీ, జూలై 31: సింధురాష్ట్రభూ పరివర్తన చట్టము యిటీవల సింధురాష్ట్ర అసెంబ్లీ సభలో ఆమోదింపబడింది. కాని, ఆ చట్టములో కొన్ని స్వవహారాంశములు గవర్నరు జనరలు యొక్క అధికారపరిమితిలోనివగుటచేత ఆ చట్టమునకు గవర్నరు జనరలుకూడా అనుమతి నొసంగవలసియున్నది. ఈ చట్టము సింధురాష్ట్రములోని హిందువులకు చాలా ప్రతిబంధకముగా నున్నదనియు దీనికి వైస్రాయి అనుమతించరాదనియు సింధురాష్ట్ర మంత్రులను డా॥ హేమాలదాసుగారున్ను రాయిసాహేబు గోకులదాసుగారున్ను వైస్రాయికి విజ్ఞాపించుకొనదలంచియున్నారు.

పోలండ్ ప్రధాని మాస్కో వెళ్లాడు

లండన్, జూలై 31: పోలండ్ (లండన్) ప్రభుత్వ ప్రధానమంత్రి మెహరాన్ నుండి విమానంలో మాస్కో నగరానికి నిన్న ప్రయాణమైనాడు. ఈయన కెయిరోలో వుండగానే స్టాలిన్ ఆహ్వానం అందినదని తెలుస్తున్నది.

సంతానం తప్పక కలుగును
మందు ఖరీదు రూ. 3 లు మాత్రమే

వివాహం ఐనతర్వాత చాలాకాలంవరకు బిడ్డలు కలుగని స్త్రీలు మా మందును వరసగా యేడు రాత్రులు పుచ్చుకొన్న సంతానవతు లగుదురు. 7 రోజులు భర్తసంబంధం లేకుండ మా "ప్రెగ్నాల్"వాడవలెను. 8వ రాత్రినుండి నియమం అక్కరలేదు. ఆమె గర్భవతియగును. ఈ మందు వేలమంది స్త్రీలకు సంతానభిక్ష పెట్టింది.
ఒక 'వైగ్‌నాల్' సీసాలో 7 మోతాదులుండును.
వెల రు. 2/8/- పోస్టేజి రు. 0-9-0 వేరు.
ఆర్డర్లను యీదిగువ అడ్రసుకు పంపుకోండి:—
లేడీ డాక్టర్, జెనానా దవాఖానా,
సి. డి. టి. పో. బా. 34, ఢిల్లీ. 2 (2-69)
LADY DOCTOR, ZENANA DAWA KHANA,
C. D. T. Post Box 34, DELHI.

గ్రాన్విల్లీపట్టణం మిత్రవశం

కౌమాంట్‌వద్ద జర్మన్‌శ్రేణిలో గండి

లండన్, జూలై 31: టెస్సీ పట్టణం (దీన్నే టెస్సీ అని కూడా అంటారు) ప్రస్తుతం అమెరికన్ సేనల ఆధీనంలో లేదనీ, దీనిచుట్టూ భయంకరమైన యుద్ధం జరుగుతున్నదనీ 'సుప్రీమ్' కార్యాలయ ప్రకటన తెలియజేస్తున్నది. కాంటాన్సెస్‌కు ఆగ్నేయంగా 7 మైళ్ల దూరంలో సెయింట్ డెనిస్ లీగాస్ట్ సమీపంలోని జర్మన్ ప్రతిఘటనస్థానం శత్రునిశ్శేషం చేయబడింది.

నార్మండీ పశ్చిమ రంగంలో వున్న మిత్రసేనలు గ్రాన్విల్లీ పట్టణంలో ప్రవేశించి అవ్రాంచెస్, గ్రాన్విల్లీ, బ్రీహాల్ పట్టణాల మధ్య ఒక్క జర్మన్ పురుగైనా లేకుండా తుడిచివేస్తున్నవి. టెస్సీకి వాయవ్యంగా తీవ్రయుద్ధం జరుగుతున్నది. గావ్రే దక్షిణంగా వున్న జర్మన్ సేనలను తరిమివేశారు కౌమాంట్ ప్రాంతంలో మిత్రపురోగమనం సాగుతున్నది.

సెయింట్ జర్మన్‌డీఎస్కాల్, కౌహాగ్నీ, సెయింట్ మార్టిన్ పట్టణాలు మిత్రవశమైనవి. 309 వ నంబరు గల కొండ (సెయింట్ మార్టిన్‌కు తూర్పుగా) జర్మనులు అనేక ఎదురుదాడులు జరిపినప్పటికీ మిత్రసేనల చేతులలోనేవున్నది. గ్రాన్విల్లీ స్థిరంగా మిత్రసేనల వశమైందనే చెప్పవచ్చు ఈ పట్టణంలోవున్న రేవును జర్మనులు సర్వనాశనం చేశారు. జర్మనీ ఉపగ్రహ రాజ్యాల సైనికులు సులభంగా ఫ్రెంచిపౌరులను సైన్యం ఖైదీలుగా పట్టుపడుతున్నారు.

అవ్రాంచెస్ పట్టణం కూడా స్థిరంగా మిత్రవశమైందనే చెప్పవచ్చు. అవ్రాంచెస్, గ్రాన్విల్లీ వీధులలో జరిగిన యుద్ధాలలో అమెరికన్ టాంకులు సైతం పాల్గొన్నవి. గావ్రే, టోరిగ్నీ పట్టణాలను అమెరికన్ సేనలు నాల్గు దిశలనుంచి కమ్మివేసినవి. అమెరికన్ సేనలు ఇటీవల విజృంభణ ప్రారంభించి నప్పటినుంచి ఇప్పటివరకు మొత్తం 10,500 మంది జర్మనులు ఖైదీలుగా పట్టుపడ్డారు. అమెరికన్ సేనలుఅవ్రాంచెస్ పట్టణాన్ని చేరి, జర్మనులు సీనదివద్ద కొత్త రక్షణలు నిర్మించుకోడానికి వీల్లేకుండా అడ్డుపడగలిగినవి.

అవ్రాంచెస్ ప్రముఖ రేవుస్థానం. ఇది బ్రెస్టు ద్వీపకల్పం, షెర్బోర్గ్ ద్వీపకల్పం కలిసేచోట సెయింట్ మిచేలీ అఖాతంలో వున్నది. గ్రాన్విల్లీకి ఆగ్నేయంగా 16 మైళ్లమేరలోవున్నది. అవ్రాంచెస్ జనాభా దాదాపు 7000 వుంటుంది.

సోమవారంనాటి జర్మన్ ప్రకటన ఇలా తెలియజేస్తున్నది: "కౌమాంట్ ఉభయపార్శ్వాలలోనూ విస్తరించివున్న జర్మన్ శ్రేణిలో మిత్రసేనలు పెద్ద గండి కొట్టినవి. కేన్‌కు నైరుతిదిశ మొదలు కౌరెంటాన్ ద్వీపకల్ప పశ్చిమకోస్తావరకు విస్తరించిన రంగంలో మిత్రసేనలు నిన్న బ్రహ్మాండంగా విస్తరించినవి. ఉభయపక్షాల సేనలు వీరావేశంతో పోరాడుతున్నవి. హాటాట్‌కు దక్షిణంగా కౌమాంట్‌కు ఇరువైపులా మిత్రసేనల దాడులన్నీ విఫలం చేయబడినవి. మిత్రసేనలు మా శ్రేణిలో పెద్దగండి కొట్టగలిగినవి నోగ్గి సర్

2 వ పేజీ చూడుడు

ఇటలీలో నాజీల ప్రతిఘటన

ఫ్లారెన్సును రక్షించుకోటానికి ప్రయత్నం

లండను, జూలై 31: ఫ్లారెన్సు పతనం కాకుండా రక్షించుకోటానికి జర్మనులు అత్యంతతీవ్రంగా ప్రతిఘటిస్తున్నారు. వారు నిన్న అనేక ఉగ్రమైన తిరుగుదాడులు సాగించారు. అవన్నీ తిరుగగొట్టబడెను. శనివారం రాత్రి జర్మనుల టాంకులు మోటారు దళాలు సాన్ మైకేల్ ప్రవేశింప ప్రయత్నించినయి. వాటిని మనవారు తిరుగగొట్టారు. అయినా జర్మనులు యింకా మొండిగానే పోరాడుచున్నారు. ఫ్లారెన్సుకు దక్షిణాన అష్టమసేన యింకా 5 మైళ్లమారములోనే గ్రెవినదీతీరానగల కొండ ప్రదేశమున యున్నది.

ఫ్లారెన్సు పశ్చిమాన అష్టమసేనకు చెందిన ఒకభారతీయ డివిజను ఆర్నోనది దక్షిణములో పిసా, ఎల్సా ప్రాంతమును ప్రవేశించినది. (రాయిటరు)

టర్కీకి జర్మనీ హెచ్చరిక

యుద్ధంలోకి దిగితే విషమపరిస్థితు లేర్పడును

టర్కీలోని జర్మన్ రాయబారి వాన్‌పాపెన్ ప్రకటన

లండను, ఆగస్టు 1: జర్మనీ రాయబారి వాన్‌పాపెన్ టర్కీని ఈవిధంగా హెచ్చరించెనని జర్మనీ వార్తాసంస్థ తెలియజేస్తున్నది: "టర్కీ యుద్ధంలో దిగిందా, టర్కీకి అతి విషమపరిస్థితు లేర్పడగలవు." అదే వార్తాసంస్థ ఆతర్వాత ఈ విధంగా ప్రకటించింది:

"బ్రిటను ఒత్తిడివల్ల జర్మనీతో సంబంధాన్ని టర్కీ తెంచుకున్నదా, ఇంతవరకు సగర్వంగా జాతీయగౌరవాన్ని నిలబెట్టుకో గలిగినట్లుగా ఇకమీద టర్కీకి వీలుకాదని టర్కీ ప్రధానికి జర్మనీ రాయబారి స్పష్టంగా చెప్పాడు."

తెగతెంపులు

ఈ వారంలోనేనా?

ఇస్తాన్‌బుల్, జూలై 31: బ్రిటన్, అమెరికా, రష్యా, టర్కీల సంప్రదింపుల మూలంగా ఈ వారంలోనే టర్కీ-జర్మనీ తెగతెంపులు జరుగుతవని అనుకుంటున్నారు. ఇది జరిగేటప్పుడు, బ్రిటను-టర్కీ ఒడంబడికలో అమెరికా, రష్యాలపేర్లు కూడా చేర్చడం జరగవచ్చునని విదేశాంగ వ్యవహారుల వర్గములలో వదంతిగా వున్నది. అటుతర్వాత టర్కీ-జర్మనీ వాణిజ్య సంబంధాలు కూడా పూర్తిగా ముగిసిపోతవి.

అంతేగాక అదానా, స్మర్నాలోని జర్మనీ విదేశాంగ వ్యవహార్తల కార్యాలయాలు మూతపడుతవి. ఇరు మధ్యప్రాచ్యంలో ఏథెన్స్ (గ్రీస్) ప్రాంతంలోని వార్తల సేకరణకై పనికివస్తూ వుండినవి.

బల్గేరియాకోస్తాలో రష్యా రాయబార కార్యాలయాలు

ఇస్తాన్‌బుల్, ఆగస్టు 1: నల్లసముద్రం కోస్తాలోని వర్నా, బర్గాస్ రేవులలో సోవియట్ రాయబార కార్యాలయాలు నెలకొనడానికి బల్గేరియా ప్రభుత్వం సమ్మతించింది. క్రమంగా, ఈ ప్రదేశములనుండి జర్మన్ దళాలను, జర్మన్ నిపుణులను పంపించి వేయడం కూడా జరుగుతుంది. మనుపు ఈరేవులు జర్మన్ వశమై వుండినవి.

అమెరికాసేన, నౌకాబలం

వాషింగుటను, జూలై 31: ప్రస్తుతం అమెరికా సైన్యం, నౌకాబలం కలిసి 11,484,522 మంది. 1939లో 3752993 మంది.

జపాన్, హంగరీ రాయబారవర్గాలుకూడా మూటాముల్లె సర్దుకుంటున్నవి.

టర్కీ మంత్రివర్గ సమావేశం

ఇస్తాన్‌బుల్, జూలై 31: నేడు టర్కీ మంత్రివర్గం సమావేశమవుతున్నది. మంగళవారంనాడు పీపిల్స్‌పార్టీ పార్లమెంటరీ గ్రూప్ సభలో టర్కీ విదేశాంగ నీతిపై దీర్ఘ ప్రకటన జరుగుతుందని తెలుస్తున్నది

టర్కీ-బల్గేరియా సంప్రదింపులు

ఇస్తాన్‌బుల్, జూలై 31: శుక్రవారం నాడు బల్గేరియా మంత్రి బాలాబానోఫ్ టర్కీ ప్రధానిని కలుసుకుని సంభాషించెను. (రాయిటర్.)

వార్సాకు 6 మైళ్లలో సోవియట్ సేనలు

లిథూనియా ప్రధాననగరం రష్యన్ వశం

లండన్, జూలై 31: రష్యనులు వార్సాకు 6 మైళ్లదూరములో అర్ధవలయాకారమున నున్నారనిన్నీ, ఆగ్నేయ యీశాన్యములనుండి సోవియటుబలాలు సంధించినవనిన్నీ జర్మన్ ఓవర్సీస్ వార్తాసంఘ సైనిక విలేఖరి యీవాళ దెలిపెను.

వార్సాకు 50 మైళ్ల తూర్పునగల నీడ్లిన్ అను ముఖ్యరైల్వే కేంద్రము ఖాళీచేసినట్లు పై వార్తాసంఘం ప్రకటించెను.

లితువేనియా ముఖ్య పట్టణమైన కోవ్నో (కౌనాస్)ను రష్యనులు ఆక్రమించారని యీదినం ఒక జర్మన్ ప్రకటన వెల్లడించెను. 1939 సం. పూర్వం లితువేనియా ప్రధాన పట్టణమైన యీకోవ్నో పట్టణం బాల్టిక్ తీరానికి 110 మైళ్ల దూరంలో ఉంది.

రీగాకు నైరుతిగా 80 మైళ్ల దూరమున గల మిటావు అను ముఖ్యమైన రైల్వేజంక్షను పట్టణంలో తీవ్రపోరాటం సాగుచున్నట్లు జర్మన్ ఓవర్సీస్ వార్త సంఘం చెప్పెను. మిటావుస్టేషను రీగాను తూర్పు ప్రష్యాను కలిపే 5 రైల్వే మార్గాల జంక్షను అయియున్నది.

ఈ పట్టణం రష్యనుల వశమైనదే. వార్సా రక్షణ ప్రాంతాలను భేదించుటకు రష్యన్ బలాలు తీవ్రంగా ప్రయత్నిస్తున్నవి కాని జర్మనులు సోవియటుసేనల ఆపియున్నారు.

కోవ్నో నగరం తూర్పు దిశలో రష్యనులు ప్రవేశింపగల్గిన స్థలమునకు జర్మనులు అదనపు బలాలను దెచ్చి భీకరముగా పోరు సాగుచున్నట్లు సోవియటు ఆనుబంధ ప్రకటన దెలుపుచున్నది.

రష్యనసేనలు డెలాటిన్ పశ్చిమాన కార్పేతియను కనుమల వరకు రెండు చోట్లలో చొచ్చుకొని రాగల్గినవని జర్మను రేడియో దెలిపెను.

సువాల్కివద్ద యుద్ధం

తూర్పుప్రష్యా చేరువలో గల సువాల్కి అను త్రికోణాకారము గల ప్రదేశములో సోవియటు సేనలు ప్రవేశించి యిపుడు తూర్పుప్రష్యా 25 మైళ్ళ దూరములో యుద్ధం చేస్తున్నవి. ఇక్కడ నీసీ అను రైల్వేజంక్షను రష్యనుల వశమైంది.

రాయిటరు.

సేవగ్రామ్‌కు గాంధిజీ ప్రయాణం

పంచగని, ఆగస్టు 1: గాంధిమహాత్ముడు సపరివారముగా నేటి మధ్యాహ్నము 3 గంటలకు పంచగనినుండి పూనాకు బయలుదేరి వెళ్లిరి. త్రోవలో మహాత్ముడు వాయ్‌లో అరగంటసేపు ఆగును. అచ్చట ఆయన ఒక గోశాలను వీక్షించును. బ్రాహ్మణ సమాజము వారిని, జిల్లాకాంగ్రెసు ప్రముఖులను కలిసికొని మాట్లాడును. నేడు మహాత్ముడు మౌనవ్రతము పూనియున్నాడు. (ఆ. ప్రె.)

పంచగనిలో ఆఖరిరోజు

పంచగని, జూలై 31: పంచగనిలో మహాత్ముడు వుండేది ఇవాళే ఒక్కరోజే. అందువల్ల ఆ మహాత్మునితో ప్రార్థనలో పాల్గొనే ఆఖరు అవకాశంకోసం చుట్టుపక్కల వూళ్లనుంచీ వూళ్లోనుంచీగూడా చాలమంది వచ్చారు. మహాత్ముడీనాడు మౌనవ్రతావలంబి. ఆ మౌనమూర్తి పార్సీయువతీమణుల ప్రార్థన మందిరంలో అడుగిడటంతోనే హర్షధ్వానాలు ఆకాశాన్నంటినయి. అనుదినమూ శ్రద్ధతో ప్రార్థనలకువచ్చి భక్తిగీతముల పాడుతూండిన పిల్లలకు మహాత్ముడు ఆటోగ్రాఫులు నిచ్చాడు. ప్రార్థనలవటంతోనే సంతకాల వేటకార్లు బాబూజీ వెంటబడ్డారు.

రేపు పూనామీదుగా గాంధీజీ సేవాగ్రాం వెడుతున్నారు: రాత్రి పూనాలో బసచేస్తారు. గురువారంనాటికి వార్ధా చేరుతారు. ఈ వారం ఆఖరికి రాజగోపాలాచారిగారుగూడా సేవాగ్రాం చేరుతారు.

కాంగ్రెసు కమిటీల ప్రస్తుత కార్యక్రమము

మహాత్ముడు నిర్ణయించిన పని సాగించవలెను

పాట్నా, జూలై 31: జైళ్లలో కాకుండా వెలుపలనున్నట్టి కాంగ్రెసు వాదులు తాత్కాలికంగా ఒక కమిటీగా ఏర్పడి, జిల్లా కమిటీలను ఏర్పాటుచేసి ఇటీవల గాంధిమహాత్ముడు సూచించిన నిర్మాణ కార్యక్రమమును కొంతవరకు కొనసాగించవలెనే సంకల్పంతో బీహారు రాష్ట్రమందు ఒక రాష్ట్రీయ కాంగ్రెసుకమిటీ ఏర్పాటు చేయడమైనది. ఈ కమిటీలో 19 మంది సభ్యులు కలరు. వీరిలో మాజీప్రధానియగు శ్రీకృష్ణసింహగారును, మాజీ ఇజానా మంత్రి అనుగ్రహ నారాయణసింహగారును, ఆచార్య జబరీనాథ్ వర్మగారును చేరియున్నారు.

గాంధీజీ ప్రకటన చేస్తారు

పంచగని, జూలై 31: బొంబాయి-మేయరు నాగిందాస్ మాస్టర్జీ కాంగ్రెసువారి నిత్య వ్యవహారాలనుగూర్చి నిన్న దీర్ఘకాలం చర్చించారు. దాసుగారు పూనా, బొంబాయి కాంగ్రెసు వాదులతో చర్చించివచ్చారు. పతాకవందనం, బహిరంగసభలు మున్నగు వ్యవహారాలు ఆపెట్టగాకుండా నడిపించటం మున్నగుప్రశ్నలు గాంధీగార్ని అడిగారు. కాంగ్రెసువారి విధికృత్యాలేమో త్వరలో ప్రకటిస్తామని బాబూజీ సెలవిచ్చారట.

సప్రూ-గాంధి సమావేశం

వార్ధా, జూలై 31: మహాత్ముడు సేవాగ్రాం చేరటంతోనే కలుసుకోవటానికని సప్రూగారు సేవాగ్రాం బయలుదేరి వస్తున్నారు.

నోటిఫికేషను

కర్నూలు జిల్లాబోర్డు యెలిమెంటరీ స్కూళ్లలో ఉపాధ్యాయినులుగా పనిచేయుటకు, బ్రాహ్మణ, బ్రాహ్మణేతర కులస్థులలో, హయ్యర్ గ్రేడు ట్రెయినింగు అయిన ఉపాధ్యాయినుల నుండి దరఖాస్తులు కోరబడుచున్నవి. అభ్యర్థినులు, తమ అర్హతలు, ట్రెయినింగు అయిన తేది మొదలైన వివరములు తెలుపుచు దరఖాస్తులు దిగువ సంతకముచేసినవారికి 10-8-44 లోగా అందునట్లు పంపవలయును.

ప్రెసిడెంటు,
జిల్లాబోర్డు, కర్నూలు.

నోటీసులు

శ్రీకాకుళం సబుకోర్టులో

O. S. 27/27 B. S. C., E. P. 51/43.

Between,

D. Hs.: కొంకి వెంకుబాయమ్మ వగైరాలు.

and

J Ds.:- యీదు సింహాద్రినాయుడు వగయిరాలు.

పైనెంబరు అమలుమొత్తం రాబట్టే నిమిత్తం వాదులు ప్రతివాదుల తాలూకు శ్రీకాకుళం సబు కి॥ యిలాకాచిన్న జొన్నవల్స అగ్రహారంలో యున్న 1/3 వంతు యి 20-0 ట్లు మెట్టు యి 46-66-2/3 ట్లు పల్లం రెండు సమానలాట్లుగా వేలం వేయించుచున్నారు. సదరు వేలం హైకోర్టువారియెదుట తే 4-9-44 దిన 11 గం॥ల లగాయతు జరుగును. సర్కారువారిపాట 1-వ లాటు రు 7,500 లు, 2-వ లాటు రు 7,500 లు. పాడు కొనదలచిన వారు నాయిదానాడు హైకోర్టువారియెదుట హాజరై పాడుకొనవచ్చును.

P. Seetharamayya,
21-7.44. Advocate for D. H.

నావద్ద బెజవాడకోట్టులో గుమాస్తాగా

వుండిన వి. యస్. సుందరం (వారణాశి నాగా సుందరం) అనునతను తే 25-7-44 ది సరియైన సంజాయిషీ ఇవ్వక నిలిచిపోయి మరల నాకు కనుపించలేదు. అతను నన్ను బద్ధపరచి నష్టపరచవలెననే దురుద్దేశ్యముతో కొన్ని కంట్రాక్టులు, పట్టుబట్లు వగైరాలను లోగడ తారీకులను వేసి కూడా చేయదలచివున్నాడని తెలియవచ్చి యిందుమూలముగా యావన్మందికి తెలియజేయడ మేమనగా, యిదివరలో సదరు వి. యస్. సుందరం యేవైనా కంట్రాక్టులు పట్టుబట్లు వగైరా వ్యవహారములను చేసి వుండినయెడల అవి నా అనుమతితోనైనను (Specific authorisation) లేక నా వప్పదల (ratification)తో నైనను చేసి వుండినయెడల అట్టివాటికి మాత్రమే నేను బాధ్యుడను. ఇతరవాటికి నా బాధ్యత యేమాత్రమున్నూ లేదు. నా బాధ్యత గల కాంట్రాక్టు వగైరాలను తెలుపగల రికార్డులు నావద్ద వున్నవి. వాటిని తెలుసుకొనగోరు హక్కుగల వ్యక్తులకు నేను చూపుటకు సిద్ధముగా వున్నాను. తే 25-7-44 ది నుంచి సదరు సుందరం చేయునట్టి యేలాటి కాంట్రాక్టులు, పట్టుబట్లు వగైరాలు నన్ను యేమాత్రం బద్ధగించజాలవు.

పరుచూరు సుబ్రహ్మణ్యం,
నెల్లూరు.

ద్వాదశ లవణ వైద్యము

12 మందులతో అన్నిరోగములను కుదుర్చగల వైద్యవిధానము.

గ్రంథం వెల రూ. 1/4/-
12 మందులు రూ. 3/-

సోలో మోపతి మెడికల్ హాల్,
కోటపాడు పోస్టు, చోడవరం (S. O.)
విశాఖపట్నంజిల్లా.

నెరిశిన వెంట్రుకల ఔషధము

రంగు పూయనక్కరలేదు, ఆయుర్వేదచికిత్స తెల్లనిరంగును మార్చి శాశ్వతముగా వెంట్రుకలకు నలుపుదిద్దును. గుణంతానిచో డబ్బు వాపసు చేయబడును. తెలుపు కొంచెమైయుండిన రు. 2 మధ్యతరమైయుండిన రు. 3-8-0. పూర్తిగా యుండిన రు. 5/-

గమనించండి:—ఇది మొదటను, చివరికి మంచి హోమ్యాపతి దా॥లు.

SANKAT HARAN OUSHADHALAYA,
No. 81. P. O., KATRISARAI (GAYA).

ఉచిత సలహా

పండిత ఇ. ఎస్. గోపన్

ఎల్లవిధములైన దీర్ఘవ్యాధులకు చికిత్సచేయుదురు.

గోపన్ కాయసిద్ధి మకరధ్వజము

బలము, ధాతుపుష్టి సజీవత్వమునకు వుపయోగించుడు.

టమిల్‌నాడు ఆయుర్వేదిక్ ఫార్మసీ, లిమిటెడ్.

తెపాలపెట్టై 278,
ఎగ్మూరు :: మద్రాసు.

గంటల పంచాంగం

తారణ సం॥ శ్రావణ శు॥ త్రయో॥
1944 సం॥ ఆగస్టు 2 బుధవారం
బు॥ త్రి రా 10-46 పూపా తె 5-40 వర్జ్యం ప 3-35 మొ 5-9 శు.
శు॥ చతుర్దశి ఆగస్టు 3 గురువారం
సం॥ చ రా 9-12 ఉపా తె 4-45 వర్జ్యం ప 1-22 మొ 2-54 శు.

ఆంధ్రపత్రిక

తారణ సం॥ శ్రావణ శు॥ త్రయో॥
బుధవారము

నిరాధారమైన భయం

పంచగనిలో హరిజన రాయబారవర్గానికిన్నీ గాంధిమహాత్ముడికిన్నీ జరిగిన సంభాషణలను గురించి మా విలేఖరి పంపిన వార్తను స్థలాంతరంలో ప్రచురిస్తున్నాము. "పాకిస్థాను సూత్రం ఆమోదించి ముస్లింప్రజాశయాన్ని మీరు గమనించినవారైనారు, ఇక మా విషయ మేమిటి?" అని రాయబారు లడిగిన ప్రశ్నకు గాంధిజీ ఈ క్రింది విధంగా ప్రత్యుత్తరించారు. 'హిందూసంఘంనుంచి శాసనంద్వారా హరిజనులను ప్రత్యేకించవలసిన అవసరంలేదు. ప్రస్తుతం మనం ఏ స్వాతంత్ర్యాన్ కోరవైతే పాటుబడుతున్నామో ఆ స్వాతంత్ర్యం మీ కోసం, నాకోసం కూడాను' మహాత్ముడు మరో విధంగా సమాధానం చెప్పగలడని అనుకోటానికి అవకాశమే లేదు. హరిజనులను హిందూసంఘంనుంచి చీలదీయటానికై చేయబడిన ప్రయత్నాల నిదివరకు తన అసువులొడ్డి నిరోధించిన మహాత్ముని నోట మరో విధమైన సమాధానం ఎలా రాగలదు? హిందువుల రక్తములో రక్తము, మాంసములో మాంసము అగు హరిజనులు హిందూసంఘంనుంచి విడిబడినప్పుడు హిందూసంఘమే లేదు. మత, సాంఘిక విషయాల్లో హరిజనులు అనేకమైన కష్టనిష్ఠురాలను అనుభవించినమాట వాస్తవం. ఈ విషయమై హిందూసంఘంలోని అగ్రజాతులవారు తమ బాధ్యతను కాదనలేరు. కాని, బుద్ధిపూర్వకం కావచ్చు, యాదృచ్ఛికంగావచ్చు, హరిజనుల కింతకాలంగా జరుగుతూవచ్చిన అక్రమానికీ, అన్యాయానికీ హిందూసంఘం యావత్తూ పశ్చాత్తాపం కనుపరుస్తూంది. 'అగ్రజాతి' హిందువు లనేకులు తమ జీవితాలను హరిజన సేవకుగాను అంకితం చేశారు. దీని నొక ప్రాయశ్చిత్తప్రక్రియగా భావించినా భావించవచ్చు.

ముఖ్యంగా మహాత్మ గాంధి రాజకీయరంగంలో ప్రవేశించింది మొదలుకొని హరిజనోద్యమం అన్నివిధాలా అభివృద్ధిచెందుతూ నచ్చింది. కాంగ్రెసు నిర్మాణ కార్యక్రమంలో అస్పృశ్యతా నివారణమూ, హరిజనోద్ధరణమూ ప్రధానాంశాలు. గాంధిజీప్రబోధం వల్లనే అగ్రజాతులు హరిజనుల యెడల తమ కర్తవ్యాన్ని గుర్తించగలిగారు; హరిజనులు తమ హక్కులను తెలిసికొని, ధైర్యంతో వాటికోసం పాటుబడుతున్నారు. కాంగ్రెసు మంత్రిపదవులను నిర్వహించినప్పుడు కూడా హరిజనోద్ధరణ కార్యక్రమాన్ని విస్మరించలేదు. చెన్నరాష్ట్రంలో హరిజన దేవాలయ ప్రవేశ శాసనాన్ని అమలు జరిపింది కాంగ్రెసు మంత్రివర్గమే. బలవత్తరములైన రాజకీయ నిమిత్తాలు అడ్డుతగలక, మరి కొంతకాలం కాంగ్రెసే అధికారంలో వుండటం సంభవించినట్లయితే హరిజన సమస్య ఇప్పటికి చాలవరకు పరిష్కారమై వుండేది.

హిందూ మహమ్మదీయులకు ఒడంబడిక కుదురునను ఆశకు అవకాశ మేర్పడినప్పుడు, తద్వారా ప్రభుత్వాధికారం ప్రజల హస్తగతం కావచ్చునను సూచనలు గాలిలో మెదలుతున్నప్పుడు, అల్పసంఖ్యాక సంఘాలవారందరూ భావి ప్రభుత్వంలో తమ తమ హక్కులనుగురించి తాపత్రయం చెందటంలోనూ, కొంత అసహనాన్ని సైతం కనుపరచటంలోనూ ఆశ్చర్యంలేదు. కాని, తమ పురోభివృద్ధిని గురించి హరిజను లెంత మాత్రం ఆందోళన చెందవలసిన అగత్యం కనుపించదు. కాంగ్రెసు హరిజనుల కెట్టి పరిస్థితిలోగానీ అపకృతి చేయజాలదు. కాంగ్రెసేగాదు, మరే యితరపక్షమైననూ హరిజనసంఘంయొక్క భవిష్యదభివృద్ధికి అడ్డునిలవజాలదు. నైతికహేతువులు అలావుంచి, దాదాపు పదికోట్ల హరిజన జనాభాయే ఇందుకు హామీ. కాబట్టి డాక్టరు అంబేద్కరుగారు గానీ, వారి అనుయాయు లెవ్వరు గానీ భావి జాతీయ ప్రభుత్వంలో హరిజనాభ్యుదయాన్ని గురించి సంశయించవలసిన పనిలేదు. రాజకీయాధికారం సిద్ధించి, ప్రభుత్వం ప్రజాయత్తం ఐనవెనుక మన మూహించిన దానికంటె శీఘ్రకాలంలోనే సాంఘిక సమత్వమేర్పడగలదు. అనేక శతాబ్దులుగ పేరుకొనిపోయిన అస్పృశ్యతాది దురాచారాలు అనతికాలంలో మాసిపోగలవు. తమ భావ్యభవ్యదయంలో అకుంఠితమైన అగ్రవిశ్వాసం గలవారై హరిజన నాయకులు తొలుదొల్త అఖిల భారత ప్రజాశయమైన సత్వర దేశస్వాతంత్ర్యానికి చేతులు కలపవలె నవి కోరుతున్నాము.

మిట్కినాలో పోరాటం

సంపూర్ణ ముట్టడి ఎన్నడూ లేదు

క్యాండి, జులై 31: అగ్నేయ ఆసియా యుద్ధకార్యాలయ ప్రకటన యిలా దెలుపుతోంది: చైనాసైనికులు 500 గజాలు పురోగమించి మిట్కినా దక్షిణభాగంలో తమ లక్ష్యాన్ని ఆక్రమించారు. అగ్నేయములో మరొకొన్ని చైనా దళాలు 250 గజముల ప్రదేశము గెలిచెను.

పాలెల్‌టూరస్తాన కొన్ని బలమైన శత్రు శిబిరాలకుండి శత్రువులను వెడలగొట్టేపని, అమితశ్రమ, పొగమంచువల్ల ఆగిపోయెను. టిడ్డింరస్తాలో యీఫాలకు 40 మైళ్ల దూరమునగల చురాచంద్‌పూరలో ఒక భారతీయదళము స్థావరం ఏర్పరుచుకొంటగల్దెను. శత్రుశిబిరములు మరఫిరంగులు తీవ్రంగా ప్రేల్చబడెను.

మిట్కినాలోని స్థితి

అసోసియేటెడ్ ప్రెస్ ప్రత్యేక విలేఖరి ఆలెన్ హంఫ్రెస్‌గారు యిలా దెలుపుచున్నారు. మిట్కినాలోని నిజస్థితిని గూర్చి అధికారవర్గాల ద్వారా యీరీతిగా సమాచారములు వెలువడుతున్నవి. చైనీయులు ఆ పట్టణం పడమటభాగము వరకు పురోభివృద్ధి గాంచియున్నారు. పశ్చిమదిశలో కూడా మిత్రసేనలు యిదే రీతిగా పురోగమించియున్నవి. అయితే అడుగడుగునకూ పోరాటం అతి భీకరంగా సాగుతోంది.

ఈ పట్టణాన్ని మిత్రసేనలు ఎన్నడూ నలువైపులా పూర్తిగా చుట్టుముట్టియుండలేదు. పట్టణం ఉత్తరాన జపానువారికి మార్గం కలదు. ఈ ప్రాంతంలో శత్రువు కడుదిట్టముగా రక్షణ లేర్పరచుకొనియున్నాడు. అ. ప్రె

'ఇస్పిట్జ్' నౌక మరమ్మత్తైనది

లండన్, ఆగస్టు 1: 35,000 టన్నుల జర్మన్ యుద్ధనౌక 'టెర్పిట్జ్' మరమ్మత్తైనట్లు రేడియోలో నడిపించబడిందని స్టాక్‌హోమ్ వార్త.

క్షామ విచారణ సంఘం

పని ప్రారంభించినది

న్యూఢిల్లీ, జులై 31: సర్. జాన్ వుడ్‌హెడ్‌గారు అధ్యక్షులుగానున్న క్షామ విచారణ సంఘమువారు పని ప్రారంభించి సంఘమువారు ఆహారశాఖ అధికారులతో యిష్టాగోష్ఠిగా సంభాషించి సంగతులు కనుగొనిరి. కార్యవిధానమును, కార్యక్రమమును నిర్ణయించిరి.

సర్ జాన్ వుడ్‌హెడ్ ప్రకటన

నేడు పత్రికాప్రతినిధుల సభలో సర్ జాన్ వుడ్‌హెడ్‌గారిట్లు చెప్పిరి: ఆగస్టు 10 తేదీన కలకత్తా వెళ్ల సభ్యులు సంకల్పించుచున్నారు. అచ్చటనుండి జిల్లాలయందలి కొన్ని ప్రదేశములకు, బొంబాయి, మద్రాసులకును వెళ్లెదరు.

కమిషనరువారు ముఖ్యసాక్షుల నందరిని పిలిపించి వారి సాక్ష్యము గైకొందురు. అవసరమైనయెడల రాజప్రతినిధి, సర్వసేనాధిపతి చెప్పు దానిని వినెదరు. రవాణాకు సౌకర్యములుచేయ మీనుచో భారతదేశమునుండి వెళ్లిపోయిన సాక్షులుగూడ కమిషను యెదుట హాజరుకావలెనని కోరబడుదురు.

హద్దులు లేవు

ఆహారపదార్థముల కొరతకు కారణము కనుగొనుట సందర్భమున ఆర్డినెన్స్ విచారణవ్యాప్తికి యెట్టి హద్దులూ యేర్పడుటలేదు. కమిషనువారి కొసంగబడిన ఆజ్ఞాపత్రముద్వారా కమిషను విచారణకు ప్రతిబంధకము లేర్పరుపబడెనని కొన్నివర్గములవారు తలచుచుండుటచే యిట్టి ఈ విషయమును తెలుపుచున్నాను. ఇట్టి భావమునకు యెట్టికారణమూ లేదు. ఆహారకొరతకు కారణములు నిర్ణయించుట కవసరమగు ప్రతివిషయమును విచారింప ఆర్డినెన్స్ కమిషనువారికి అధికార మొసగుచున్నది.

గత సంవత్సరము యేర్పడిన దుస్థితి మరల కలుగకుండ చేయుట కవసరమగు ప్రతివిషయమును విచారించి, తగిన సలహా లొసంగుటకుగూడ ఆర్డినెన్స్ కమిషనువారికి సర్వాధికారము లొసంగుచున్నది.

రహస్య విచారణ

సాక్ష్యమును రహస్యముగా గైకొనవలెనని సంఘమువారేకగ్రీవముగా నిర్ణయించిరి ఇందుకు కారణము లేవనగా: మేము విచారింపవలసిన విషయము లనేకములు. మా విచారణ ఈదేశప్రజలకు అత్యంత ముఖ్యమైనది. మేము చేయవలసిన పని చాల జాగ్రత్తతో కూడుకొనియున్నది. ఈపని జయప్రదముగా జరుగుట కెట్టి నిరోధము వుండరాదని మాతలంపు ఏమి జరిగినది? ఎందుకు జరిగినది అను విషయమై వీలైనంత మంచి సాక్ష్యమును గైకొని, హేతుఫలములను నిర్ణయించి 1943 సం॥లో నేర్పడిన దుస్థితి యేర్పడకుండ మేము సలహా లొసంగవలసియున్నది. ఈ పని విజయవంతముగా జరుగుట కనుకూల పరిస్థితులలో పనిచేయు నవకాశము మాకువుండవలెను. సాక్షులు చెప్పుదానిని శాంతముగా, నిష్పక్షపాతముగా విని దాని నిజాసిజములను నిర్ణయించుటకు మాకు అవకాశముండవలెను. జరిగిపోయిన విషయములను గూర్చి దేశములో వాదోపవాదములు చెలరేగెననియు, ద్వేషభావము ప్రబలెననియు మీకు తెలిసియేయున్నది. మా యెదుట సాక్ష్యమిచ్చువారు తమ మనస్సులో నున్న దానిని సంపూర్ణముగా, ఏ విషయములను దాచకుండ సంగతులు తెలుపవలెనని మేము వాంఛించుచున్నాము. కమిటీవారి దైనందిన విచారణ యిదివరకువలెనే ముందుగూడ రాజకీయ, సాంఘిక వివాదములకు కారణభూతమైన యెడలను, అ. భా. ఆహార విధానమును అమలు చేయుటలో వివిధ వర్గములవారు చూపుచున్న సామరస్యమునకు భంగము కలిగించిన యెడలను మహానర్థము చేకూరును. ప్రజల విశ్వాసము హెచ్చునట్లు చేయుట ప్రస్తుతము అత్యవసరము. ఇందుకు సరోగసులు కలిగించుచుటను చెప్పుటయు, వ్రాతలు వ్రాయుటయు అత్యంత శోచనీయముగా నుండును.

సాధ్యమైనంత త్వరలో రాజకీయముగా సత్యాతప్రయోజనకర మగు నివేదిక తయారుచేయవీలగు విధమున పనిచేయుట మా ఆశయమై యుండవలెను. ఈ కారణములవల్ల, నేనును, సంఘమునందలి నా తోడి సభ్యులును జాగ్రత్తగా విచారించిన మీదట, సంఘ కార్యక్రమము రహస్యముగా జరుగవలెనని ఏకగ్రీవముగా నిర్ణయించితిమి. ఈ కారణములు పత్రికలవారికి సంతృప్తి కలిగించునవియు, వారు మాకు అన్ని విధముల తోడ్పడెదరనియు కోరుచున్నాను.

పత్రికలకు సంగతులు తెలుపు యేర్పాటు

ఈ నిర్ణయఫలితంగా మంచి అనుభవము కల ఒక ఇండియా ప్రభుత్వ ప్రచార శాఖ అధికారిద్వారా పత్రికలకు సంగతులు తెలుపు యేర్పాటు చేయబడినవి. ఏమి జరుగుచున్నదో ఈ అధికారి పత్రికలవారికి ఎప్పటికప్పుడు తెలుపుచుండును; కార్యక్రమ స్వరూప స్వభావములను పత్రికా ప్రతినిధులు కోరిరి. అ. ప్రె.

మరణ సుంకాలు విధించేది ఎవరు?

ఫెడరలుకోర్టు ధర నిర్ణయించే యత్నాలి

ఢిల్లీ, జులై 31: మరణసుంకాలు విధించి వసూలుపరచుటకు అధికారం ఢిల్లీ ప్రభుత్వానికి ఉన్నదా? రాష్ట్రప్రభుత్వాలకు ఉన్నదా? అనే ధర్మసందేహం వచ్చింది. ఈ విషయమై ధర్మనిర్ణయము చేయవలసినదిగా ఫెడరల్‌కోర్టువారిని ఇండియాప్రభుత్వం కోరింది. ఆగస్టు 16 తేదీని ఫెడరలుకోర్టులో యీ విషయమై విచారణ ప్రారంభమవుతుంది. ఇండియా ప్రభుత్వం తరపున యున్నూ, రాష్ట్రప్రభుత్వముల తరపున యున్నూ, పన్ను చెల్లించే ప్రజల తరపునయున్నూ ముగ్గురు న్యాయవాదులు వాదిస్తారు. సర్. బి. యల్. మిత్తరుగారు (ఇండియా ప్రభుత్వపు అడ్వొకేటు జనరలు) సర్. చిమన్‌లాలు సెటిల్వాడుగారు, అల్లాడి కృష్ణస్వామి అయ్యరుగారు వాదిస్తారు.

మరణసుంకములను విధించుట విషయమై గత బడ్జెటు సమావేశంలో ఢిల్లీ అసెంబ్లీలో ఖజానాశాఖాసభ్యుడు ఇట్లు చెప్పెను:

ఇండియా ప్రభుత్వానికి పర్మనెంటుగా ఒక మంచి ఆదాయమును ఏర్పాటు చేయవలసియున్నది. అది వ్యవసాయేతరమైన పన్నులవసూలుగా ఉండాలి. అది కేంద్రప్రభుత్వం వసూలుచేసేదిగా ఉండాలి. కాని, ఆ పన్నుల ఆదాయంలో కొంతభాగం ఆయా రాష్ట్రములకు పంచిపెట్టబడును. ఈ యుద్ధసమయంలో చాలామందికి అపారమైన ఐశ్వర్యము లభిస్తోంది. పేదవానికి భాగ్యవంతునకు ఉండే వ్యత్యాసం అంతరం అధికమవుతోంది. ఈ యుద్ధకాలంలో ఎన్ని పన్నులు విధించినప్పటికీ, ధనికుడు మరింత ధనవంతుడవుచునే యున్నాడు. యుద్ధానంతరం అనేక ముఖ్యమైన దేశాభివృద్ధులకు ద్రవ్యం కావాలి. కనుక మరణసుంకాలు విధించుటవల్ల, పెద్ద పెద్ద ఆస్తులను తమ వారసులకు సంక్రమింపజేసి మరణించెడివారందరికి వారి ఆస్తి ప్రమాణములను బట్టి పన్నులను విధించుటవల్ల అట్టి ఐశ్వర్యంలోని భాగం ప్రభుత్వమునకు ఆదాయంగా లభించగలదు. ఈ పన్నును విధించే అధికారం కేంద్ర ప్రభుత్వానికి ఉన్నదా? రాష్ట్రప్రభుత్వానికి ఉన్నదా? అనే సంశయం కలుగుతోంది. ఈ సంశయం తొలగిపోతే, రాబోవు ఢిల్లీ అసెంబ్లీ సమావేశంలో యీ మరణసుంకముల గూర్చిన చట్టం ప్రతిపాదింపబడును.

కిరసనాయిలు ధర తగ్గింపు

ఢిల్లీ, జులై 31: ఇండియా గవర్నమెంటువారు 1944 ఆగస్టు 1 తేదీ నుంచి మోటారుస్పిరిట్‌కు గాలను 1కి 0-1-6 చొ॥ ధర తగ్గించడమైనదని ప్రకటించారు. 8 గాలనుల కిరసనాయిలుకు 0-4-0 చొ॥ ధర తగ్గించవలెనని నిర్ణయించారు. 4 గాలనుల కిరసనాయిలు పట్టే డబ్బాకు డబ్బా ఖరీదు 0-1-0 చొ॥ హెచ్చించడమైనది కనుక 2 డబ్బాల కిరసనాయిలు ఖరీదు ఇ వరకుకంటె ఇప్పుడు 0-2-0 తగ్గినది.

సూత్న ప్రాచ్యనౌకా బలాధిపతి

లండను, జులై 31: అడ్మిరల్ సోమర్‌విల్ స్థానే, ప్రాచ్య నౌకాబలాధిపతిగా అడ్మిరల్ సర్ బ్రూస్ ఫ్రేజర్‌గారిని నియమించడమైనది. త్వరలో సోమర్‌విల్ మరొక ఉద్యోగంలో చేరుతాడు.

జర్మనీపై దాడులు

లండను, జులై 31: మ్యూనిక్ ప్రాంతంలో, తదితర కేంద్ర జర్మన్ స్థావరాలలోగల మిలిటరీ లక్ష్యములపై, విమానాశ్రయాలపై అమెరికన్ విమానాలు, దిట్టమైన పైటర్ విమానబృందసహాయంతో, దాదాపు 1200 పైగా వెళ్లి దాడులు జరిపివచ్చినవి.

కలవారు తెలిపికొనుటకు వీలైన సహాయమంతయు చేయును, బయటబెట్టు వీలగు సంగతు లన్నిటిని ప్రజలకు తెలుపుచుండును. అ. ప్రె.

జెయిలు అధికారులపై దావా

శ్రీ హరిరావుగారి కేసులో విచారణ

బళ్లారి, జులై 26: సుప్రసిద్ధ కాంగ్రెసువాది అగు శ్రీ సూరంపూడి శ్రీహరిరావుగారు మద్రాసు ప్రభుత్వంపై రూ 4,000 నష్టపరిహారానికి బళ్లారి జిల్లా కోర్టులో దావా దాఖలుచేశారు. 1942 సెప్టెంబరులో భా. రక్ష. క్రింద రాజమహేంద్రవరం సబ్ కలెక్టరు శ్రీహరిరావుగారికి ఒక సం॥ము కఠినశిక్ష విధించారు. వారాశిక్షను ఆలీపురం జెయిల్లో అనుభవిస్తూండగా చిత్తచాంచల్య కారణాన ఆలీపురం జెయిలునుంచి కడలూరు పిచ్చివాళ్ల జెయిలుకు సూపరింటెండెంటు పంపించాడు. అక్కడ 1942 డిసంబరు మొదలు 1943 జూలై మాసంవరకు శ్రీ హరిరావుగారిని నిర్బంధంలో వుంచారు. ఆ విధంగా నిర్బంధంలో వుంచటం అక్రమమనిన్నీ తనకు చిత్తచాంచల్యం లేదనీ అక్రమ నిర్బంధానికి ప్రభుత్వంవారు 4 వేల రూపాయలు నష్టపరిహారం ఇవ్వాలని శ్రీహరిరావుగారు దావాదాఖలు చేశారు. ఆ దరఖాస్తు నేడు బళ్లారిజిల్లాజడ్జి మాక్‌గారి ఎదుట విచారణ వచ్చింది ఈసందర్భంలో ప్రతివాదులైన బళ్లారిజిల్లా కలెక్టరు జెలు సూపరింటెండెంటు జెయిలు మెడికల్ ఆఫీసర్ వాఖ్యూమ్మలాల్ని పబ్లిక్ ప్రాసిక్యూటరుగారు దాఖలుచేశారు.

వాదియైన శ్రీహరిరావుగారి వాదనిది జెయిలు నిబంధనలప్రకారం తమకు వుండవలసిన సౌకర్యములు కొన్ని లేకపోవుటవల్ల అల్లీపురం జెయిల్లో వుండగానే నానేకపర్యాయాలు జెయిలు అధికారులకు ఆ విషయమై కంప్లెయింట్లు చేసివున్నాను. సరియైనఆహారం, వసతి, శుచి, శుభ్రత, ఇటువంటివేమీ జెయిల్లో కనిపించలేదు. విశాఖపట్నం సెంట్రల్ జెయిల్లో 1931 సం॥లో దుర్భరమైన పరిస్థితులను కొన్నింటిని తొలగించుటకు నేను 67 రోజులు నిరాహారదీక్షపూనాను. అప్పుడు పోగారు ఆ జెయిలు సూపరింటెండెంటుగా వున్నారు. వారే ఈ కేసులో ఇప్పుడు రెండో ప్రతివాది. అప్పుడు నా విషయమై విశాఖపట్నంజిల్లా జడ్జిగారు రాష్ట్రప్రభుత్వంవారి వుత్తర్వుమీద కొంత దర్యాప్తు చేశారు. హేగారి తరిగీ అలీపురం జెయిలు సూపరింటెండెంటుగా వున్నారు. నేను అలీపురం రాగానే నామూలంగా అనేక చిక్కులు కలుగుతాయని ఇతర జెయిలు వుద్యోగస్థుల ఎదుట అన్నారు. అందువల్ల కడలూరు సెంట్రల్ జెయిలుకు ట్రాన్స్‌ఫరు చేయిస్తానని గూడా అన్నారు. అలీపురం జెయిల్లో వుండగా నేను పంపుకున్న కంప్లయింటు నిర్లక్ష్యం చెయ్యటంవల్లనేను నిరాహారదీక్షకు ఉపక్రమిస్తున్నానని తెలియజేశాను. 14 9-42 తే॥ ఖైదీలపై జరిగిన లాఠీ ఛార్జిని గూర్చి గూడా ఒక కంప్లయింటు పెట్టాను. నా మూలంగా యిబ్బందులు కస్తాయని నన్ను కడలూరు జెయిలుకు ట్రాన్స్‌ఫర్ చేయుటకు ఒక మతి సర్టిఫికెటు తయారుచేసి నాకు మతి సర్రిగ్గా లేదని అందులో వ్రాయించారు స్వతంత్ర మెడికల్ ఆఫీసర్ అభిప్రాయమే మిన్నీ నాకు తీసుకోలేదు. ఆకీతిగా వారు ఇతర మెడికల్ ఆఫీసర్ల అభిప్రాయం తీసుకోవలసిన అవసరం జెయిలు మాన్యయల్‌లో సు ల్యూనసీ లక్షణాలలోనూ, ఇండియన్ ప్రిజన్సు యాక్టులోనూ వున్నా ఆ నిబంధనలను వారనుసరించలేదు. నాకు చిత్తచాంచల్యం వుందో లేదో తెలుసుకోవటానికి కొంతకాలం పరిశీలనలో వుంచలేదు. ఒక మేజిస్ట్రేటు సర్టిఫికెటు గూడా తీసుకోలేదు. ఏమీ లేకుండా నన్ను కడలూరు సెంట్రల్ జెయిలుకు నామీద ఈర్ష్యచేత పంపించారు. నాకు పిచ్చిలేదు. మంచి ఆరోగ్యంతో వున్నాను. అందువల్ల అప్పటి సెంట్రల్ జెయిల్ సూపరింటెండెంటు నేను జెయిలువ్యవహారాల్లో అతనికి బాగా తోడ్పడుటవల్లనే నిర్బంధకాల పరిమితిని లెక్కించుటకు సిఫార్సుచేశాడు. నేనక్కడ వుండగా 17-12-42 తేదీ మొదలు 10-7-43 వ తేదీ వరకూ మనుష్య పరిణామమునొకదానిని రచించివున్నాను. నాశిక్షకాలపరిమితిముగియటంలో నేనన్నవదిలేశారు. ఆ ఉన్మాద చరపాలలో ఏకాంతవాసం అనుభవించటం అక్కడ అనేక అసౌకర్యాలుండటం మూలంగా నాకు చాలా మనోవ్యథ కలిగింది. అక్కడ నిర్బంధంలో వున్నానని నా భార్యకు అధికారులు తెలియజెయ్యలేదు. నేను గౌరవంగా బతికే పౌరుణ్ణి, పత్రికారచయితను సంఘ సేవాపరుడను. నాకు పై జెప్పిన ప్రతివాదులవల్ల సమష్టిగా గాని వ్యష్టిగా గాని నష్టపరిహారం ఇప్పించవలెను. అలీపురం జెయిల్లో నేనుండగా నాకు భోజనానికి ఇవ్వబడిన అన్నంముద్ద 35 ఔన్సులు వుండాలి. కాని 5 ఔన్సులు తక్కువగా వుండేది. ఈవిధంగా రోజు 1 కి జెయిలు మెత్తంమీద 5 వేల ఔన్సుల అన్నం ఏమైపోయిందో ఎవరికీ తెలియదు కాదు. అక్కడున్న పాయిఖానాలోకి 26 మంది మాత్రం వెళ్లవచ్చు. కాని 800 మంది ఖైదీలు దాన్ని ఉపయోగిస్తున్నారు. జెయిల్ మాన్యయల్‌లో నిర్ణయింపబడిన నీటి సప్లయి లో మూడవవంతు మంచినీరు ఖైదీలకు ఇస్తున్నారు. అక్కడ ఆస్పత్రిలో ఏవో 3 లేక 4 చాకరకం మిక్శ్చర్లుతప్ప వేరే ఇతర మందులేమీ లేవు.

ప్రభుత్వంతరపు మొదటి ప్రతివాది (ఐ. ఎం. ఫ్రేజర్) వాదమిది: పిచ్చి సర్టిఫికెటు, వాది ఆరోగ్యంగూర్చి ఇన్స్పెక్టరు జనరల్ ఆఫ్ ప్రిజన్సుపంపిన రిపోర్టుపై ప్రభుత్వంవారు చర్య తీసుకున్నారు. వాదినుంచి నాకు వుత్తరాలు వచ్చినవి. మెడికల్ ఎవిడెన్సుబట్టి ప్రభుత్వంవారే మీ జోక్యం కలగజేసుకోలేదు.

ఆర్. హా. డా. సుందరరాజన్‌గారలు జాయింటు స్టేట్‌మెంటులో ఇట్లా తెలిపాడు. వాది ఎక్కడో లోపాల సృష్టించి (ఇతరులకు కనిపించని, కల్పెయింటు చేస్తూవుండేవారు. 1931 నిరశన వ్రతంలో పాలు, గుడ్లు, పండ్లదారా పుచ్చుకుంటూ ఇంకొకాంక్షా ఇప్పించమనేవాడు. అప్పుడు ఎంక్వయిరి జరిపింది కలెక్టరుగాని జడ్జిగాడు.

చిత్తసంబంధమైనవ్యాధితో అతడున్నాడు గాని నిరశన వ్రతంపై లేదని కలెక్టరు వ్రాశాడు. ఆ కాలంలో అతను 98 నుంచి 105 పౌన్లు హెచ్చాడు. ప్లెయింటులో చెప్పిన కారణాలకు అసలుకారణాలకుసంబంధమే లేదు. మంచి పక్కా భోజనం ఇవ్వాలని లేకపోతే నాల్గురోజుల్లో నిరశనవ్రతం చేస్తానని 5-9-1931 తేదీన వెదిరించాడు.

నా కేగనుక ద్వేషంవుంటే నా జెయిల్లోనే వుంచుకొని వుండేవాణ్ని. అతని మంచికొరకే కడలూరు పంపించాం. తోడిఖైదీల కేమాన్నిగూడా పరిగణించాం. రెండవప్రతివాది ఇక్కడనుంచి మారిపిస్తానని అన్నమాట అబద్ధం. 1942 సెప్టెంబరు 14 వ తేదీనలాఠీచార్జి సంగతి, అందు వాదిభాగం అంతా డిపార్టుమెంటల్ సెక్రటరీకి పంపించబడింది. జెయిల్లో జరిపేచర్చ నిబంధనలకు అనుగుణంగానే వుంది. వాదికవిధమైనచిత్తచాంచల్యతో వున్నాడని కలెక్టరు జెయిలు సూపరింటెండెంటుగూడ అభిప్రాయపడ్డారు. అది అప్పుడప్పుడు కనిపిస్తూవుండవచ్చు. ప్రతివాదులు తీసుకొన్నచర్య సదుద్దేశ్యంతోనేనిజేఅసలు 1935 భారత చట్టం 270 సెక్షను క్రింద ప్రభుత్వ అనుమతి లేందే ఈ దావా వచ్చింది కాబట్టి ఇర్రెలతో సహా ఈ దావాను కొట్టివేయాలి. అన్నం తక్కువ ఇస్తున్నారన్న మాట అబద్ధమని సెప్యూటీ జెయిలరు తెలిపిన మెడ్యూలు తర్వాత దాఖలు చేస్తాము. రెండు బ్లాకులలోనూ 500 మంది ఖైదీలున్నారు. పాకీదొడ్లో 46 మంది కూర్చునేందుకు వీలుంది. ఇంత నీ రివ్వాలని జెయిల్ మాన్యుయల్ యెక్కడా చెప్పలేదు. మూడు, నాల్గు మిక్శ్చర్లుమాత్రం వున్నాయన్నమాట అబద్ధం. 23 వ తేదీకి కేసు వాయిదా వేశాడు.

రెండవ రంగం

1 వ పేజీ తరువాయి

పైర్‌కు వాయవ్యంగా పశ్చిమంగా అమెరికన్ సేనల తీవ్రయుద్ధములు విశేషములైనవి. నోర్‌డివాల్‌కు దక్షిణంగా, సెరెస్సెనోక

వ్యాపారస్థులకు మంచి తరుణము

రసాయనములు, రంగులు, సుగంధ ద్రవ్యములు | ఎస్సెన్షియల్ ఆయిల్సు, ఎరువులు, గంధకము | ఔషధాలు వగైరా, వగైరా-

కొనదలచినట్టిగాని, అమ్మదలచినట్టిగాని స్టాకిస్టులు, డీలర్లు మాతో సంప్రదించగోరెదము.

R. S. KOTHARY & CO., 7, Karbala Mohammad St., Calcutta.
Telegraphic address "Overmatch" Phone - B. B. 5 6 2.

మద్రాసు అండ్ సదరన్ మరాటా రైల్వే.

ఎం. ఎస్. ఎం. రైల్వే దొనకొండ రన్నింగ్ షెడ్డువద్ద బొగ్గు నిర్వహించుటకు పెందర్లు కావలెను.

సంవత్సరమునకు నిర్వహింపవలసిన బొగ్గుమొత్తము సుమారు 31,000 టన్నులు.

షెడ్డు.	ఆఫీసరు.	కంట్రాక్టు కాలపరిమితి.
దొనకొండ, గుంటూరు 418 మైలువద్ద పెందర్లు	డిస్ట్రిక్టు ప్రొస్పెక్టివ్ సూపరింటెండెంటు (పవర్) ఎం. అండ్ ఎస్. ఎం. రైల్వే, గుంతకల్లు.	20-8-44 మొదలు 31-3-45 వరకు.

లోగడ అనుభవము అవసరము.

నెట్టు 1-కి రు 3/- ల వంతున ఆఫీసుగారివద్ద చెల్లించి ఫారములు తీసికొనవచ్చును. ఈ సొమ్ము వాపసు యివ్వబడదు.

పెందర్లు, 1944 సం॥ ఆగస్టు నే 11 వ తేది మధ్యాహ్నం 12 గంటలలోగా పంపవలెను.

మద్రాసు, 28-7-1944.

E. L. ROBERTS,
Ag. Chief Operating Superintendent.

జాగ్రతగా వుండండి



...కొంతమంది వర్తకులు ఆఫ్‌గన్ స్నో ఖాళీ బుడ్లను పోగుచేసి, వాటిని యేదోనాశి రకంస్నోతో నింపి ఆఫ్‌గన్ స్నో అని అమ్ముతున్నారు. ఈ అక్రమ అభ్యాసమునుండి మిమ్ము కాపాడుటకు సాధారణంగా గాజుబుడ్లను ప్రత్యేక కార్టన్సుతో ప్యాకుచేసి, యిప్పుడు నలుపు, తెలుపులో మా ఇ. ఎస్. పి. సీలు, బొమ్మలో చూపిన మాదిరి అంటించుచున్నాము. ఆఫ్‌గన్ స్నోను కొనేటప్పుడు యీ సీలు, ప్యాకింగు కదల్చకుండా వున్నది లేనిదీ చూచి మరీకొనండి.

Manufactured by:
E. S. PATANWALA, BOMBAY. 12.
SOLE AGENTS:

PATANWALA LTD.
BOMBAY. 3.



కోహినూరు వజ్రానికి సాటిలేనట్టుగానే కోహినూరు గాలిపటం, ఫిషింగు ట్వయినులు, కుట్టు దారములు గూడ శ్రేష్ఠతలో సాటిలేనివని మీరు గ్రహించగల్గుదురు.

kohinoor

వివరములకు:
నహాల్‌చంద్ లాలూచంద్,
బారియా బిల్డింగు, ఫైథోని, బొంబాయి
సాదర్ బజారు, ఢిల్లీ.

EM 25

తెలుగు వాఙ్మయ వికాసం: ఉదాహరణ కావ్యాల ప్రాశస్త్యం

శ్రీ నిడదవోలు వెంకట్రావుగారి ప్రసంగం

చెన్నపురి, జూలై 30: "తెలుగులో ప్రబంధాలు, నాటకాలు, దండకాలు, వచనకావ్యాలు, యక్షగానాలు ఇత్యాది యెన్నో శాఖలు వున్నాయి. అందు ఉదాహరణ వాఙ్మయం ఒక శాఖ. ఈ శాఖ లన్నిటి స్వరూపం నిర్ణయించి, సర్వతోముఖాభ్యుదయకరంగా ఎంచగలిగిననాడే తెలుగు వాఙ్మయశోభ పరిపూర్ణంగా కనిపిస్తుంది" అని శ్రీ నిడదవోలు వెంకటరావుగారు నిన్న సాయంత్రం ఆంధ్రవిజ్ఞాన సమితిలో 'ఉదాహరణ వాఙ్మయం' అనే విషయాన్ని గూర్చి మాట్లాడుతూ చెప్పారు.

ఉదాహరణ వాఙ్మయాన్ని గూర్చి ఇల్లా చెప్పారు: "శా. నీవాద్యుండవు, నిన్ను దెల్పుచదువుల్, నీ చేత మే లొంద, నీకై వాఙ్మాజ లొనర్తు, నీ వలన బ్రహ్మాండ వర్షుల్ పుట్టు, నీ కేవల్పు పరియన్యజీవ భజనం బేనొల్ల, నీయందు మద్భావం బందదగు, గుమారగిరినాథా, చంద్రచూడామణీ" ఈ పద్యం రావిపాటి త్రిపురాంతక కవిరచించిన త్రిపురాంతకోదాహరణం లోనిది ఉదాహరణ ఎల్లా వుంటుందో చెప్పటానికైనా పద్యం మంచి ఉదాహరణ. ఏదు విభక్తులు ఒక్క పద్యంలో వ్రాయవచ్చు. లేదా ఒక్కొక్క పద్యంలో ఒక్కొక్క విభక్తి ఉపయోగించి వ్రాయవచ్చు. అందు వృత్తం, కవిక, ఉత్కలిక వుంటయి. కవికలో సగం ఉత్కలిక. కవికలో రగడ వుంటుంది. తెలుగు వాఙ్మయానికి ఉదాహరణ వాఙ్మయం ఒక ప్రత్యేకత నిచ్చింది. రావిపాటి త్రిపురాంతకుడు త్రిపురాంతకోదాహరణం అని వ్రాశాడు. ఉదాహరణ కావ్యాలు శివపరంగా గాని, భక్తిపరంగా గాని విష్ణుపరంగాగాని వుంటయి. వెంకటేశ్వరోదాహరణం (పెద్దతిరుమలయ్య తాళ్లపాక) చిత్రకవి పెద్దన, అప్పకవి, ఏనుగు లక్ష్మణకవి, మచ్చ వెంకటకవి (ముఖలింగేశ్వరోదాహరణం) విశ్వనాథ సత్యనారాయణ మున్నగువారు రచించారు. తెలుగుదాన్ని బట్టి సంస్కృతంలో పాల్కురికి సోమనాథుడు ఉదాహరణలు వ్రాశాడు. పాల్కురికి సోమనాథుని బసవోదాహరణము వీటన్నిటికి ప్రథమము. ఇందలి విషయాలను కొన్ని లాక్షణికులు గూడా ప్రమాణంగా పరిగణిస్తారు. ప్రబంధాల కివి ఏమాత్రం తీసిపోవు. ఇప్పటికి మనకివి చాలాకొద్దిగనే లభించినయి. స్వీయచలు, యక్షగానాలు, శతకాలు, గేయాలు దేశకవిత, మప్పియంతములు ఇందు చేరినవే. సంస్కృతంలో గూడా తెలుగు పద్ధతినే సోమనాథుడు ఉదాహరణ వ్రాశాడు. తెలుగుమాటల తీపి, తెలుగునుడుల సొంపు, జన్నెల పదాలు, తుమ్మెద పదాలు మున్నగు దేశి కవితలోని మాధుర్యం ఉదాహరణలో ప్రస్ఫుటమౌతుంది. ఉదాహరణవాఙ్మయమంటే శ్రద్ధవహించి దానిని ఉద్ధరించినపుడే తెలుగు వాఙ్మయ ప్రత్యేకత బయటికి రాగలదు.

రా.సా. ఆదుర్తి రామారావు గారి పారితోషికపు స్కాలరుషిపులు

రావుసాహేబు ఆదుర్తి రామారావు గారి విద్యాదానములలో 1944-45 సం॥ నకు స్కాలరుషిపులు యీ దిగువ 9 మందికి క్రొత్తగ ఒసంగబడెను:

డా॥ డి. గోపాలస్వామిగారు (ఎం. డి. తరగతి) డి. కోదండరామస్వామి (3 బి. ఎస్. సి.) జి. వి. రామారావు (ఇంటరు-కాకినాడ) కుమారి కె. సావిత్రి దేవి (ఇంటరు. రాజమండ్రి) డి. సత్యనారాయణ (ఇంటరు ఏజవాడ) ఎ. సుందర రామయ్య (ఇంటరు మదనపల్లి) డి. వి. సుబ్రహ్మణ్యశర్మ (కొవ్వూరు) జి. ఎస్. శేషగిరిరావు (హిందుపూరు) వి. కోనేటి రావు (విజయనగరం).

ఇవిగాక యిదివరకు స్కాలరుషిపులు పొందుతున్నవారు 29 మందికి యీ యేడు కూడ యిచ్చుచున్నారు.

ప్రత్తిధరలు-ఆంధ్రవాణిజ్య సంఘం

ఆంధ్ర వాణిజ్యసంఘంవారు ప్రత్తి ధరల నిర్ణయం గూర్చి ఇండియా ప్రభుత్వ వాణిజ్యశాఖ కార్యదర్శికి యిట్లు వ్రాసిరి:-

ప్రత్తి కనీసపుధరలు చాల తక్కువగ నిర్ణయించబడినవి. బళ్ళారి ఆదోని గుంటకలు రాయచూరు తెలుగు ప్రాంతములందు పండుచుటి ఎం. జి. పట్టర్ను కొటను 13/16 కనీసధర 370 నిర్ణయింపబడింది స్థానికధర యద్దానికి పూర్వమే 380 యుండెను. కనుక యిప్పుడు రవాణాఖర్చులు ఉత్పత్తి ఖర్చులు అన్నీ చాల ఎక్కువయినందున ధర యికను ఎక్కువ చేయకపోతే ప్రత్తి పండించుటకు రయితులకు ప్రోత్సాహమే యుండదు. కనుక యీ రకం ప్రత్తి కనీస ధర పెంచవలెను.

ఉపాధ్యాయులు తెలివైనవారుగ నుండాలి

కార్పొరేషను విద్యకై ఋణంచేయాలి

మదరాసు, ఆగస్టు 1: డా॥ సి. రాజగోపాలాచారిగారు నిన్న సాయంకాలం పార్కుటౌను మింటు వీధిలో కార్పొరేషను పాఠశాల ప్రారంభోత్సవము నొనరించిరి. డిప్రెజలు కౌన్సిలరు పి. భాష్యం చెట్టిగారు అతిథులకు స్వాగతమొసంగుచు ఆరవంలో మాట్లాడుచు, రాజగోపాలాచారిగారు తమ డిప్రెజుకి మూడేళ్లుగ రాలేదనియు, వారివంటి నాయకులు ఏపని ప్రారంభించినా జయమగును కనుక యీ కార్యానికి వారి నాహ్వానించితిననియు, యీ పాఠశాలయందు సుమారు 100 మంది హరిజన విద్యార్థులు కలరనియు తెలిపిరి.

కమిషనర్ షి నాయిగారు పన్నుసంచుచు పాఠశాలలకు యెక్కువ మంది విద్యార్థులు వచ్చుటలేదు, బిడ్డలంతా వచ్చేలాగు నిర్బంధించడానికి చట్టం ఉపయోగించి, అమాయకులైన తలిదండ్రులను భయపెట్టి అయినా యెక్కువమంది బిడ్డలను రప్పించాలనియు చెప్పిరి. ప్రస్తుత సమయంలో పాఠశాలలకు భవనాలు కట్టలేము కనుక అసౌకర్యాలెన్నోగల అద్దె యిండ్లలోనే క్రొత్తపాఠశాల స్థాపించుచున్నామనిరి.

సి. రాజగోపాలాచారిగారు ఆరవంలో ఉపన్యసించుచు, అన్ని భాషలు కలిసిపోయినా యనియు భాష్యం చెట్టిగారు ఆరవంలో మాట్లాడినందుకు నన్నవసరం లేదు, వారు ఆరవంలోనే యింతభాగా మాట్లాడినపుడు తెలుగులో ఇంకా ఎంతటి మాట్లాడగలరో ఊహించవచ్చునియు చెప్పిరి. కార్పొరేషను వ్యవహారాలందు ప్రజల కిపుడు న్యాయం జరుగుచున్నదనియు, పిల్లలను బలవంతాన బడికి రప్పించి లాభం లేదనియు, సౌకర్యాలెక్కువ చేయాలనియు చెప్పిరి. ఇండియాలో అందరు చదువుకోవాలని కోరేవారేగాని అక్కరలేదనరు. బడికి రావాలంటే పేదబిడ్డలకు బట్టలు, పుస్తకాలు, మధ్యాహ్నం భోజనం యిత్యాది సౌకర్యాలన్నిచేయాలి. వారిదారిద్ర్యం పోగొట్టాలి. ఉపాధ్యాయులు మంచి తెలివైనవారు నేర్పరులుగ నుండాలి. ఏపని లేకుంటే పేష్టరుపని అని వచ్చినవారు పనికిరారు. విద్యార్థులకు మంచిగింజ లుండాలన్నట్లు విద్యావ్యాప్తికి ఉపాధ్యాయులు మంచివారుగ నుండాలి. కలెక్టరులు గవర్నరులు ఎలాంటి "ముఠాల్లో" ఐనా వుండవచ్చు (నవ్వు) కాని ఉపాధ్యాయుడు తెలివైనవాడుగ ఉండక తప్పదు. భవననిర్మాణానికి కార్పొరేషను హారు తక్కువ వడ్డీకి ఋణం చేయుటకు యిదియే మంచి సమయం. కట్టడం యుద్ధానంతరం చేయవచ్చును. ప్రాంతీ కమిషనరు (పుల్లారెడ్డి)గారు అందరిచేత మంచి అనిపించుచున్నాడు, అది అతని సమర్థతకు నదర్శనము. క్రొత్త కమిషనరుగారు మధురలో మంచిపేరు పొందినవారే. వారును అన్నిసౌకర్యాలు చేకూర్చెదరని నమ్ముచున్నాను. అని రాజగోపాలాచారిగారు తెల్పిరి.

విద్యాశాఖాధికారి ఎస్. శంకరం గారు వందనము అర్పించుటతో సభ ముగిసింది.

శ్రీ నాథన్‌గారికి విందు

మద్రాస్ స్పెషల్ అధ్వయిజరు శ్రీ టి. ఎ. వి. నాథన్‌గారికి ఎస్. కె. సుందరంగారు నిన్నరాత్రి కూటకడి మద్రాస్‌లో విందు చేశారు. చాలామంది పత్రికా ప్రతినిధులు వచ్చారు కొంతమంది మాట్లాడాక నాథన్‌గారు తాము 17 ఏళ్లు జస్టిసు పార్టీలో వున్నా ఇప్పుడు నిష్పక్షంగా వ్యవహరిస్తామన్నారు.

కస్తూరిబానిధి ఆంధ్రకార్యవర్గము

మదరాసు, జూలై 27: శ్రీమతి జి. దుర్గాబాయిగారు, కార్యదర్శి యిట్లు వ్రాయుచున్నారు:—కస్తూరిబా గాంధి జాతీయ స్మారకనిధి ఆంధ్రరాష్ట్ర కార్యకర్తసభ ఆగస్టు 6 వ తేదీన ఆదివారం ఉదయం 10 గం. ఏజవాడలో సి. రాజగోపాలాచారిగారింట జరుగును.

విక్టోరియా పురమందిరము

నూజివీడు విక్టోరియా పురమందిరము సోషల్ క్లబ్బు, శ్రీ రాణీరామయ్యమ్మారావుబహద్దరు వారిపుస్తకాలయముల వార్షికోత్సవము నూజివీడు పంచాయితీబోర్డు ఎక్జిక్యూటివు ఆఫీసరు శ్రీ గోపాలకృష్ణమూర్తి బి. ఏ., ఎల్. ఎల్. బి., గారి అధ్యక్షతక్రింద వైభవముగా జరిగినది. శ్రీ దశిక సూర్యప్రకాశరావుగారు "జాతీయవిద్య"మనుగూర్చియు, శ్రీ యర్రోజు మాధవాచార్యులు, ఎం. ఏ., గారు తమ "ఉత్తర దేశయాత్ర"మనుగూర్చియు ఉపన్యసించిరి. 1944-45 సంవత్సరమునకు పురమందిరాధ్యక్షులుగా శ్రీ మాధవాచార్యులు గారు ఏకగ్రీవముగా ఎన్నుకొనబడిరి.

మదరాసు ధరలు

మదరాసు, ఆగస్టు 1:

వేరుపెనగ: (531 పౌ॥ బా॥ 1 కి ఎక్సుపోర్టు గిడ్డంగులు) క్రొత్తరకం పెషినవప్పు దిలీ ఆఫీసువెం 74-0-0 74-0-0 వేరుపెనగనూనె (ఇంగ్లీసు కాంది 500 పౌను గంది) 1 కి చెక్కురకం 165 166 ఎక్సుపెల్లర్ పేర్పటాట్సు తోవహా 169-0-0 170 పెంకాయనూనె 38 పౌనుగండన్సు 1 కి 18-10-9 కొబ్బరి కాయలు (పిలోను రకం) 1100 కి 130-0-0. 150-0-0: రెండో రకం కొరడాచేరి 95-0-0 105-0-0: ఆముదము (బిల్ డిలెవరీ) ఎక్సుపెల్లరు వర్ ఇంగ్లీసు కాంది 500 పౌనుగంది 11 వ రకం 195-0-0

చక్కెర: కాన్పూరు 47-5 6. 47-6-9

బంగారు, వెండి: పవరను 1 కి (చిల్లరధర) 52-2-0 పెట్టాబంగారు తులం 76-2-0: సీసవెండి తులము 100 కి (రెడి) 139-8-0 తులంవెండి 1 కి 1-7-0.

లోహపు మార్కెటు: ఇనుము కమ్మిచీలలు 1" రు. 0-7-0 2" నుండి 3" పౌను 1 కి 0-7-0 3"నుండి 6" పౌను 0-7-0 ఇనుము కొయ్యమర చీలలు షిలింగు 1 కి 2-0-0 చేతపంపులు నెం. 2 32-0-0 ఇంగ్లీసు చేతపంపులు ఇండియను రకము 22-0-0: గొట్టనూతుల పంపులు 1¼" 1½" 8 నుండి 12-0-0 కుళాయిల ఇత్తడి మూతలు ¾" 2-0-0 కుళాయిల ఇత్తడి మూతలు ¾" 2-12-0 యం. యస్. ఉక్కు చదరపు పట్టెలు స్టాకులేదు ఎం. ఎస్. రౌండు రేకులు ¼" రు. 21-0-0 ⅜" 18-0-0 నుండి 20-0-0 ⅝" రు. 18-0-0 ఉక్కురేకులు 4"×2"×2" 13 రేకులకట్ట 50-0-0 మలాము రేకు 26 బి. డబ్ల్యు. జి. 30-0-0 24 బి. డబ్ల్యు. జి. 30-0-0 22 బి. డబ్ల్యు. జి. 25-0-0 మలాము తీగెలు 16 నుండి 20 వరకు బి. డబ్ల్యు. జి. 2-0-0 1 పౌను. యం. యస్. అడ్డగడియములు మరలు 1 పౌ॥ 1-0-0. ½" పైగా 0-12-0: ఇత్తడి. గుండ్రనివి కడ్డీలు ¼" నుండి " 2-12-0 యల్. బి. ¾" పైగా 2-8-0.

న్యూయార్కు ప్రత్తిమార్కెటు

న్యూయార్కు, జూలై 31:

న్యూయార్కు ప్రత్తి: అక్టోబరు 21 09/21·09: డిశెంబరు 20·89/20·89 జనవరి 20·77 / 20·77 మార్చి 20·72 / 20·72 మే 20·06/20·56 జూలై 20 40/20·40

మిడ్లింగ్ హోజరు 21-84

అక్టోబరు (గరిష్టధర) 21·28
(కనిష్టధర) 21·09

నవలలు-నాటకములు-కథలు-

నవల అనిన ఒకని జీవితమును రసవంతముగా నిర్ణించునది. నాటక మనిన ఒకని జీవితమును నమస్కారముగా చూపించునది. కథ అనిన ఒకని జీవితమునందలి రమ్యమైన ఒక ఘట్టమును విడమర్చి చెప్పునది. సరస్వతీ గ్రంథమండలివారి 45 నవలలు, 11 నాటకములు 35 కథల పుస్తకములు ఇందుకు పేరుబడినవి. సరస్వతీ పవర్ ప్రెస్, రాజమండ్రి.



వైమానిక బలప్రయోగము

జర్మనీదేశంలో ముందు జరుగబోయే సంఘటనల సూచనలు అప్పుడే కనబడుతున్నవి. త్వరలోనే జర్మనీపై, మిత్ర వైమానిక నీలమేఘ పంక్తులు ఆకాశమున దట్టముగా క్రమ్ముకొనగలవు. ఇండియాలో మనము వాడుకొనుటకు లభించు బ్రైటా - బీట్, యింకా యితర పీక్ ఫ్రీన్ బిస్కట్లు విశేషముగా యుద్ధ విజయమునకు అవటు కావలసియున్నవి. అటి వైమానికుల సహాయమునకై యీ బిస్కట్లు యుద్ధరంగమునకు తరలుట మనము సంతోషించవలసిన విషయము.



మీరు తెలివితేటలు గలవారేనా?



అయితే, మీకు మంచి ఆసక్తి, మార్పుగల జీవిత మిదిగో! 17½ సం॥ వయస్సు, పైబడిన వయస్సు గలిగి, మెట్రిక్యులేషన్ గాని దానికి సమానమైన పరీక్షగాని ప్యాసైయున్న యువకులు రాయల్ యిండియన్ నేవీలో రైటర్లుగా చేరుటకు అర్హులగుదురు. లోగడ ఆఫీసు అనుభవముగాని నౌకా అనుభవముగాని వుండవలసిన అవసరము లేదు. ఓడ నిర్వహింపబడుటకు దానికి సంబంధించిన ఆఫీసుపని యావత్తు రైటర్లు చేయవలసి యుందురు. ప్రారంభవేతనము నెలకు రూ 60/- లు. మంచి శక్తిసామర్థ్యములు గలవారు ప్రమోషను పొందుటకు చాల అవకాశములు కలవు. సమీపమునగల రిక్రూటింగు ఆఫీసుకు స్వయముగాగాని జాబుద్వారాగాని నేడే వ్రాసికొనుడు.

★ ఆర్. ఐ. ఎన్. లో రైటరుగా చేరినవారికి ప్రారంభ జీతము నెలకు రు 60/- లున్ను నెలకు రు 3/- ల డెఫర్డు జీతమున్ను యివ్వబడును. దీనికితోడు నివాస వసతి, రేషనులు, బట్టలు, వైద్యసౌకర్యములు ఉచితంగా యివ్వబడును. ఇంకా ధారాళమైన శలవు సౌకర్యములు, అదనపు అలవెన్సులు కలవు.

రైటర్లు దిగువ పనులను నేర్చుకొందురు . . .

టైపురైటింగు, ఫైలింగు, వుత్తరాలువ్రాయుట, పంపుట మొదలైన పనులతోపాటు సెక్రటేరియల్ పనులు • అన్నిరకముల స్టోరులగురించిన లెక్కలపని • క్యాషియర్ పనులు, నావకంపెనీలదబ్బు చెల్లించుట, లెక్కలువ్రాయుట • రికార్డులను నిర్వహించుట • ఆర్. ఐ. ఎన్. లో వివరించిన శిక్షణ కనకూలముగా నౌకా చట్టము • కోడులను నిర్వహించుట • పిస్టలు, రైఫులు వుపయోగించుట • కొండలలోను, తెరచాపలతోను బోటులు నడుపుట • విషవాయునివారక సాధనములు • ప్రథమ చికిత్స.

దిగువ తెలిపిన యే రిక్రూటింగు ఆఫీసుకైనా నేడే వ్రాయుడు:

మదరాసు:—పుదుపేట లైన్సు, మౌంటురోడ్ పోస్టు ఆఫీసు..
ఏజవాడ:—బందరురోడు.
బెంగుళూరు:-కబ్బన్‌రోడు.
విశాఖపట్టణము—ఆంధ్ర రాజసిరిగు వర్కుస్ బిల్డింగ్సు, విశాఖపట్టణము (వాల్తేరు రైల్వేస్టేషన్).

R·I·N
India's Navy

AAA 613

క్షయ, జీర్ణించిన అజీర్ణవ్యాధి, కాలేయ సంబంధమైన జబ్బులు, వాతరోగము, అతిమూత్రము, బోదకాళ్లు, సర్పదంకట వ్యాధులు, శిశువ్యాధులు, స్త్రీవ్యాధులు, మొదలైనన్నియు హోమియోపతిక్ విధానము ద్వారా చికిత్సచేయబడును. వ్యాధి పూర్తివివరములు తెలియపరచుచు వ్రాసికొనుడు. పోస్టు బాక్సు నెం. 10210, కలకత్తా.

నూలు కంట్రోలు

కోటాపద్ధతిమీద దిగువ తెలిపిన మిల్లులనుండి మాకు సప్లయి కాబడు నూలును సమానముగా పంచుటకు గాను, 1940, 41, 42 బేసిక్ సంవత్సరములలో మా వద్ద సదరు మిల్లుల నూలును కొన్న కాతాదారులు దిగువ తెలిపిన వివరములతో వెంటనే మాకు స్టేటుమెంటు పంపవలసినదని కోరుచున్నాము.

(1) మా యిన్‌వాయిస్ తేదీ, నెంబరు.
(2) నెంబరు వివరములు.
(3) మొత్తము.
(4) ధర్మము యితర ఖర్చులు చేరి బిలువ.

ఒక్కొక్క మిల్లురకములకు ప్రత్యేకముగా స్టేటుమెంట్లు పంపవలెను. డీలర్సు లైసెన్సు నకలు గూడ పంపవలసియున్నది.

1. దావనగిరి కాటన్ మిల్సు లిమిటెడ్, దావనగిరి.
2. జయశంకర్ మిల్సు బార్సి లిమిటెడ్, బార్సి.
3. నారాయణ్‌దాస్ చునిలాల్ స్పిన్నింగ్ అండ్ వీవింగ్ మిల్సు, గదగ్.
4. శేలం రాజేంద్ర మిల్సు లిమిటెడ్, శేలం.
5. పులికాట్ మిల్సు లిమిటెడ్, తిరుచెంగోడ్.
6. ఏవయిన యితర మిల్లులు.

గోపీనాథ్ ట్రేడింగ్ కంపెనీ,
470, మింటుస్ట్రీటు, పి.టి. మద్రాసు.
హెడ్ఆఫీసు : మద్రాసు.
బ్రాంచీలు : నెల్లూరు, బెజవాడ.

THE DENTOXYL CO., Sadar, KARACHI.

పో. బా. 3116 యునైటెడ్ ఏజన్సీస్ బెజవాడ, బొంబాయి. (ఆంధ్రడిస్ట్రిక్టు)
ట్యూబు 1-కి రు 1/-వంతున అన్ని స్టోరలో దొరకును.



ఆయుర్వేదాశ్రమం(స్థాపితం: 1898)మద్రాసు.

ఆంధ్రా కాంగ్రెసు శాసనసభ్యులు

రేపు గుంటూరులో సమావేశం

మహాత్మాగాంధీగారు జిన్నాగారికిని, బ్రిటిషుప్రభుత్వమునకును సూచించిన రాజీమార్గములను గూర్చి ఆలోచించుటకు గాను ఆంధ్రజిల్లాలలోని కాంగ్రెసుపార్టీకి చెందిన శాసన సభ్యుల యొక్కయు, ప్రత్యేక ఆహ్వానములు పంపబడిన ఇతర కాంగ్రెసు నాయకులయొక్కయు సమావేశము రేపు ఆగష్టు నెల 3 వ తేదీ మధ్యాహ్నము 3 గంటలకు గుంటూరు పురమునందు శ్రీ దేశభక్త కొండా వెంకటప్పయ్యపంతులుగారి గృహమందు జరుగును.

అయ్యదేవర కాళేశ్వరరావు,
బెజవాడ గోపాలరెడ్డి
ఉప్పటూరి వెంకటపున్నారావు.

చెన్నరాష్ట్ర చేనేత పారిశ్రామికుల సంఘకార్యవర్గ సభ

నిడుబ్రోలు, జూలై 27: నేడు ప్రబలియున్న నూలు దొంగవ్యాపారము, నూలు కొరత, ప్రభుత్వమువారు నియమించిన యుద్ధానంతర చేతపరిశ్రమ పునర్నిర్మాణ సంఘము, చేనేతవస్త్రముల వ్యాపారములో లాభముల పంపకము, ద్వితీయరాష్ట్ర చేనేత పారిశ్రామికుల మహాసభా తేదీ నిర్ణయము, యింకా యితర ముఖ్యవిషయములు చర్చించుటకుగాను చెన్నరాష్ట్ర చేనేతపారిశ్రామికుల సంఘకార్యవర్గసమావేశము 5-8-44 న ముండపేటలో జరుగుతుందని, కార్యదర్శి శ్రీప్రగడ కోటయ్యగారు తెలియపర్చుచున్నారు.

తిరుపతి పురపాలక సంఘ అవసర సమావేశము

పరిపాలన నివేదిక

తిరుపతి, జూలై 25: నిన్నటి దినము తిరుపతి పురపాలక సంఘ అత్యవసరసమావేశము, ఉపాధ్యక్షులు శ్రీ కె. హెచ్. అబ్దుల్‌మజీద్ అధ్యక్షతక్రింద జరిగెను. అందులో 1943-44 సం॥ పురపాలక పరిపాలక నివేదికను కమిషనర్ వారు తయారుచేసినట్లు అంగీకరించడమైనది.

పరిపాలన నివేదికలో, పురపాలకసంఘమువారి సభలను జరుపుటలో క్రమము లేదనియు, ఆజండాలోని విషయములను పరిష్కరించుటలో చుట్టుకుతనము లేదనియు, కార్యము జరుగుపద్ధతిని అవలంబించుట తృప్తికరంగా లేదనియు గుర్తింపబడియుండెను.

పురపాలక సంఘమువారు విద్యుచ్ఛక్తి దీపములకు బదులుగా సాధారణ దీపములు వేయుటకు నిశ్చయించిరి. కాని దీనికి ప్రభుత్వమువారు ఒప్పుకొనలేదు. దేవస్థానమువారికిన్ని, వీధులకున్ను విద్యుచ్ఛక్తి (కాంట్రాక్టు) ఒడంబడిక 1942 సం॥ మే పూర్తియైనది. కాని యింతవరకు దానిని తిరిగి యారంభించుటకు ప్రయత్నము పూర్తికాకేదనియు గుర్తింపబడెను.

పురములో 1638 బాలురును, 1572 బాలికలు యున్నారు. వీరిలో 621 బాలురకు, 935 బాలికలకు విద్యకొరకు యేర్పాటు కొబడలేదు. పురపాలక సంఘాధిపత్యమున నుండు పాఠశాలలలో యుండు విద్యార్థులకు తగు వైద్య తనికి లేదు.

ఈ సంవత్సరము లో 60 సమావేశములు జరిగినవి. కాని అందులో 17 సమావేశాలు కోరము లేక నిలిచిపోయినవి.

అబ్దుల్ హమీద్‌సాహెబు గారి కొట్లో దొంగతనం

తెనాలి, జూలై 29: తెనాలి మునిసిపల్ కవున్సిలరు అబ్దుల్ హమీద్‌సాహెబుగారి గడ్డలషాపులో రాత్రి యింటిపైనున్న పెంకులు తీసి బద్దలు విరిచి, బల్లకూర్పును భేదించి లోన ప్రవేశించి యెవరో గల్లాపెట్టెలోని షుమారు రు 50-0 0 ల రొక్కమును దొంగిలించికొని వెళ్లారు. తెల్లవారి 8 పోట్టు చేయగా పోలీసువారు విచారించుచున్నారు.

ఆర్యవైశ్య యువజన మహాసభ

తెనాలి, జూలై 31: ఆర్యవైశ్య యువజన మహాసభ కేంద్ర కార్యకర్గ సమావేశం ఆగస్టు 11 తేదీని తర్లపాడుగ్రామంలో జరుగునని కార్యదర్శిని శ్రీమతి కొల్లా తాయారమ్మగారు తంతివార్త పంపుచున్నారు.

పశుచికిత్స

ఆరమాసములనుంచి ఆంధ్రదేశములో పశువులకు అంటువ్యాధులు సోకి చాలా మరణించుచున్నవి. శ్రీ డాక్టర్, యేజెన్ శ్రీరాములుగారు కృష్ణా, గుంటూరు, పశ్చిమగోదావరి, నెల్లూరుజిలాలలో ఇటీవలనే ప్రచారము గావించి రైతులకుతగిన సలహాలు నిచ్చిరి. నెల్లూరుజిలా అల్లూరులో సుమారు రెండువేల పశువులకు చికిత్స చేసిరి. ముంచికపశువులకు అంటువ్యాధులు సోకకుండకూడ వారు తగిన సలహాలనిచ్చుచున్నారు.

ఆహారసమస్య

గ్రామోద్యోగుల సభ

పొన్నూరు, జూలై 28: పొన్నూరు డివిజన్ విలేజి ఆఫీసర్ల కాంగ్రెస్ పొన్నూరు సబ్ తాలూకా ఆఫీసులో శ్రీ ఆర్. సి. జోషి ఐ. సి. యస్. సబ్ కలెక్టరు వంగోలుగారి అధ్యక్షతక్రింద జరిగెను.

నారాయణరావు రివిన్యూ యిన్‌స్పెక్టరుగారు, ప్రభుత్వమువారి చిన్నచిన్న మొత్తముల సేవింగ్సు సర్టిఫికెట్ల విధానము. ఆ మొత్తములను రైతులనుంచి యేవిధముగా వసూలు చేయవలసినది వివరముగా చెప్పిరి.

సీతారామయ్యగారు గ్రామస్థులను యేవిధము వారి ఆదరించి వారి మన్నవలను పొందగలుగునది, లీడలకు ఏ ఏ విధముల సహాయము చేసి వారి మంచిమనసు సంపాదించి వారిని యుద్ధకృషికి తోడ్పడుటకు పురుటకు యే విధముల వారి ఉద్యోగించవలసినది చెప్పిరి.

శ్రీ సబ్‌కలెక్టరుగారు దేశములోని ఆహారపరిస్థితిని తెల్పుచూ గ్రామాధికారులు వారి గ్రామములోని పంటను ఆ గ్రామస్థులకు సరిపడ ఎంత కావలసినది. మిగులు పరిగావున్నది లెక్కలు వేసి మిగతాధాన్యమును యితరత్రా పోకుండా చూడవలయుననియు పంట తక్కువ ప్రదేశములలోని మన సోదరులకు ఆహార కొరత లేకుండా మనము పంపవలయును గ్రామ మనసబు, కరణం ఎట్టి కగైరా నవుకరులకు హానరోరియంగా కొంతడబ్బు యిస్తూవున్నారు గాని వారికి సరిపడ ప్రభుత్వోద్యోగులు అనుకొని వారికి జీతములు యిచ్చుటలేదనియు వారికి యితర విధముల రాబడి వుండుననియు వారే ప్రభుత్వమునకు పునాదులనియు, వారికి తగు కష్టములకు సరిపడజీతములు యిచ్చుట లేదని నా ఉద్దేశ్యము అనియు వారు ప్రభుత్వ తాబేదారులు కారనియు గౌరవ పుర్యోలనియు చిన్న మొత్తముల సేవింగ్సు వసూలు విషయములో తగు సహాయము చేయవలయుననియు యిచ్చుకు దాచుకొన్న డబ్బుతో నుండువచ్చు ఆర్థికమాంద్యములో లాభించవచ్చునని చెప్పిరి. (స్వ. వి.)

ఇండ్లసోదాలు అరెస్టులు

అమలాపురం, జూలై 29: గొల్లకోట సోమరాజు, నరసింహమూర్తిగార్ల ఇండ్లు సోదాలు చేసి గొల్లకోట సోమరాజుగారి యింట్లోనాన్ వైలెంటు రివల్యూషన్ అనే పత్రిక దొంకినదని అరెస్టుచేసి రిమాండుసం దుంచిరి.

రాజోలు తాలూకా కాంగ్రెసు సెక్రటరీ కస్తూరి వెంకటేశ్వర్లుగారిని అహింసా విప్లవం అనే తెలుగు ప్రతి దొంకినదని అరెస్టుచేసి ఇక్కడ సబ్‌జైలులో రిమాండులో నుంచారు.

చెరుకూరి విశ్వనాథంగారిని 1942 ఆగస్టులో తీగలు తెంపారని మిలటరీవండి శెలవులో వచ్చినవెంటనే కేసుపెట్టి ఇక్కడ సబ్‌జైలులో నుంచారు.

నాటకప్రదర్శనం

పేటపాలెము, జూలై 28: రావూరిపేటలో చాలసంవత్సరములక్రిందటస్థాపింపబడిన శ్రీ జ్ఞానోదయ నాటకసభవారు వారిజ్ఞాపకార్థము శ్రీ సారస్వతనికేతనమువారికి మూలధనమునుగూర్చుటకై యిటీవల "ద్రౌపదీ వస్త్రాపహరణము" అను నాటకమును చక్కగ బ్రదర్శించి ప్రేక్షకుల కపరిమిత సంతోషము కలిగించిరి. ఈనిధికి షుమారు రూ 250/- విద్యార్థి మ యికములకై విని యోగించుట కేర్పాటులు జరుపబడినవి. ఈనిధి సేకరించుటకై కృషియొనర్చిన పై సామాజికులను యీసమాజపు మేనేజరు శ్రీ దేవన సుబ్బారాయుడుగారును వారి విధులను చక్కగ నిర్వర్తించి పలువురు మన్నలబడినిరి.

మహాత్ముని 'దక్షిణాఫ్రికా సత్యాగ్రహ చరిత్ర'

(2 భాగములు)

పై గ్రంథమును గ్రంథాలయముల కుచితముగ పంపుమిత్తము కొవ్వూరు-ఆంధ్ర గీర్వాణ విద్యాపీఠమువారికి గ్రంథాలయముల బావితాను మేరుపంపి రెండు సెలలైనది. 29-6-44 వ తేదీని దీనివివయమై జ్ఞాపకముచేయుచు వారికి లేఖకూడ వ్రాసియుంటిమి. తమకు పుస్తకములు చేరలేదని గ్రంథాలయములవారు పలువురు మాకు వ్రాయుచున్నారు. వ్యక్తిగతముగ జవాబులు పంపుట సాధ్యముగాదు. దీనివివయమై ఇకమీదట గ్రంథాలయములవారు నేరుగ కార్యదర్శి, ఆంధ్రగీర్వాణ విద్యాపీఠము, కొవ్వూరు, పశ్చిమ గోదావరి జిల్లా చిరునామాకు వ్రాయగోరెదము.

ఆంధ్రగీర్వాణ విద్యాపీఠమువారు పై గ్రంథము ప్రతులను వీలైనంత త్వరలో గ్రంథాలయముల కందజేయగలరని నమ్ముచున్నాము.

పెదపాలెము 28-7-44.
పా. నాగభూషణం, కార్యదర్శి
అం. దే. గ్రం. సంఘము.

రెడ్‌క్రాస్ సంఘం

వొంగోలు సబ్‌కలెక్టరుగారి ప్రసంగం

నిడుబ్రోలు, జూలై 28: యీరోజు సాయంత్రము స్థానిక హైస్కూలులో రెడ్‌క్రాస్ సంఘ ఉద్దేశ్యమును తెలుపుటకు శ్రీ ఆర్. జి. జోషి. ఐ. సి. యస్. సబ్ కలెక్టరుగారి అధ్యక్షతక్రింద సభ జరిగెను. శ్రీ డి. రామయ్య బి. ఏ యల్. టి. జిల్లా విద్యాశాఖాధికారిగారు రెడ్‌క్రాస్ సంఘముయొక్క స్థాపన వాటి ప్రధానోద్దేశ్యములు యుద్ధసమయములలోను శాంతి సమయములలో వాటిపని ధారా ఆదర్శములలో శత్రుపక్షముగాని మిత్రపక్షముగాని యుద్ధములలో దెబ్బలు తగిలినవారికి సేవ చేయుట మానవసేవయే ప్రధాన మరియు, శాంతి సమయములో ఆరోగ్యమును సూచి ప్రజలకు బోధించుననియు అదుర్లప్రతి దేశములోను ఈ సంఘములు ఏర్పాటై మానవసేవ చేయుచున్నవనియు, అందరు యీ సంఘములలో చేరగాని నిధికి చందాలు యిచ్చిగాని మానవసేవ మానవకల్యాణమునకు తోడ్పడవలయుననియు చెప్పిరి.

అధ్యక్షుడు: ప్రస్తుత యుద్ధపరిస్థితులు యుద్ధమువల్ల ఆహారపదార్థములు, కిన్నాలు పంచదార కగైరా యిబ్బందులు ప్రతి వారికి తెలియుచున్నవనియు, ఈ పిల్లలు మరు యుద్ధానంతర పౌరులుగాను నాయకులుగాను సౌఖ్యములు పొందుదురనియు, ప్రస్తుతపరిస్థితులలో టెక్నికల్ పరీక్షలను యితర విధముల మనము వృద్ధికి పోవుటకు చాలా అవకాశములు కలవనియు అవకాశములు వున్నప్పుడు వాటిని వుపయోగించుగాని దేశసేవ దేశకల్యాణమునకు తోడ్పడవలయుననియు చెప్పిరి.

శ్రీ యస్. కోటయ్య బి ఏ యల్. టి. గారు అధ్యక్షులకు శ్రీ డి. ఇ. ఓ. గారికి సభికులకు అభివందనములు చెప్పి సభ సమాప్తిచేసిరి.

శిశుపోషణాలయ ప్రారంభోత్సవము

చీరాల, జనవరి 26: ఈవూరి రెడ్‌క్రాస్ సంఘమువారి యాజమాన్యమున ఈవూరి గ్రామమునపోష్ చావడిలో తాత్కాలికముగా మాతా శిశురక్షణాలయమును ఏర్పాటుచేసిరి. అక్కడ మాతా శిశువులకు తగు సపర్యలు చేయుటకు, పసిపిల్లలకు పాలు పోయుటకు ఒక హెల్తువిజిటరును (స్త్రీ)ని ఏర్పాటుచేసిరి. సదరు మాతా శిశు రక్షణాలయమునకు మొన్న బంగోలు సబ్‌కలెక్టరు శ్రీయుత ఆర్. సి. జోషి, ఐ. సి. యస్. గారిచేత ప్రారంభోత్సవము గావింపబడెను. వారే సభకు అధ్యక్షతవహించిరి. శ్రీమతి బి. యం. డి. కృష్ణాబాయిగారు (ఆసుపత్రి డాక్టరు) సంస్థ వలన లాభములనుగురించి ముచ్చటించిరి. అధ్యక్షులవారు సంస్థ బాగా నడుచుటకు అందరు సహాయ సహకారములు చేయమని అందరికి విజ్ఞప్తి గావించిరి. హెల్తు లిజిటర్ శిశువుకు పాలుపట్టుట స్నానము చేయుట ఎట్లో మాపిరి. తదుపరి పండ్లు తాంబూలములు పంచిపెట్టిరి. ధన్యవాదములతో సభ ముగిసినది.

హైస్కూలు అభివృద్ధికి విజ్ఞప్తి

గుంటూరు జిల్లా బోర్డుకు నూతనముగా నామినేట్ చేయబడిన శ్రీయుత పూటుకూరి రామయ్య శ్రేష్ఠిగారిని అభినందించుటకు చీరాల విజయా కో ఆపరేటివ్ స్టోర్సు డైరెక్టరులు ఒక తేనీటివిందును మొన్న సాయంకాలము గావించిరి. విందు అనంతరం కొందరు శ్రేష్ఠిగారిని అభినందించుచూ, ఈ వూరి హైస్కూలు అభివృద్ధికి పాటుపడ వలసినదనియు, విద్యార్థులకు తగు వసతి ఏర్పాటు చేయుచు రానున్న ప్రజా ఎన్నికలలో ప్రజాభిమానము చూరగొనవలసినదనీ కోరుచూ ఉపన్యసించిరి. శ్రేష్ఠిగారు తమకు చేసిన గౌరవమునకు కృతజ్ఞతను దెల్పుచూ తమ సభ్యత్వకాలములో తమ శక్తికొలది పాటుపడెదమని జవాబుయిచ్చిరి. ఈవూరి మిల్లు ఓనర్సుసంఘంవారు గూడ రామయ్య శ్రేష్ఠిగారిని అభినందించుచూ ఒక అల్పాహారవిందును గావించిరి. (స్వ. వి)

పాతపట్నం తాలూకాలో బియ్యం పంచడము

శ్రీకాకుళం, జూలై 25: శ్రీకాకుళం సబ్‌కలెక్టరు శ్రీ పేర్ దొరగారు, స్పెషల్ డిప్యూటీ కలెక్టరు శ్రీ జి. భీమశంకరం పంతులుగారు, సైక్లోన్ రిలీఫ్ కమిటీ వర్కింగ్ కార్యదర్శి చి. నాగేశ్వరశాస్త్రిగార్లు పాతపట్నం తాలూకాలోని జగన్నాథపురం, బురుజువాడ, జగ్గయ్యపేట, కురిడింగిసీడి, ఘటుని, పెదాద, పొప్పంగి గ్రామములలోని షుమారు 700 కుటుంబములకు ఒక్కొక్కరికి ఒకవారమునకు సరిపడు బియ్యమును పుచితముగా రిలీఫుకమిటీ తరఫున పంచిపెట్టిరి.

"లివరైన్"
పిల్లల కడుపులో బట్టల్రాదు

రేమన్‌వారి "మలోలినా"
మలేరియాకును ఇతర ఉష్ణప్రదేశముల జ్వరములకున్ను ప్రసిద్ధి చెందిన ఔషధము. లివరు, స్ప్లీను వ్యాధులకు కూడ పనిచేయును 6 ఔ॥ బుడ్డి రు. 1/8/- డజను రు. 15/12 గ్రోసు రు. 162/- పోస్టేజి వగైరా అదనము.
రేమన్ లేబరేటరీస్,
పో. బా. 12210, — కలకత్తా.

నవయౌవనము
ధాతుపుష్టికి, కామశక్తి రమనవిలాసిధి యుక్తమైనదనుచు వీర్యమును వృద్ధిపరచి ఎల్లరకును దాంపత్యజీవితానందం కల్గించును. డబ్బా రు. 1. మదనమంజరీఫార్మసీ, 184, సైదాపేటారోడు, మద్రాసు.
ఏలూరు:—రాజా మెడికల్ స్టోర్సు.
రాజమండ్రి: ఈశ్వరదాసు అండ్ కో., మెయిన్‌రోడ్డు.
పాలకొల్లు:—దాంబే ట్రేడింగు కంపెని.
తాడికొండ:—నేటివ్ డాక్టర్, పానకాలబారు.
లక్కోరి:—ఇ. యస్. కృష్ణయ్య, కంట్రాక్టరు.
తిరుపతి:—త్రివింగ్ మెడికల్ స్టోర్సు, గంధిరోడ్
ఉరవకొండ:—గట్టు నారాయణప్ప అండ్ సన్సు.

నెరసిన వెంట్రుకలకు పరవౌషధము
KALA TEL (Regd.)
కాలా తేల్ (రిజిస్టర్డు)
భారతీయ వనౌషధులతో శాస్త్రీయపద్ధతులమీద చేయబడినది, తెల్ల వెంట్రుకలను సరిచేయగల పుత్తమ ఔషధము. క్రమంగా వాడితే కుదుళ్ళనుంచీ నల్లని క్రొత్తవెంట్రుకలు యెదుగుతవి. ప్రమాదకరమైన రసాయనికము లేవీ లేవు. వెంట్రుకలను రాలకుండా చేస్తుంది. సీసా 1-కి రు. 2-0-0 మాత్రమే పోస్టేజి వేరు. వర్తకు లందరివద్దను కెమిస్టులవద్దను దొరకును. జాబులు ఇంగ్లీషులో వ్రాయుడు.
సోల్ డిస్ట్రిబ్యూటర్స్:
ఢిల్లీ కెమికల్ అండ్ పెర్‌ఫ్యూమరీ వర్క్సు,
సుత్తార్‌మండీ, లాహోర్.

"స్టార్ రంగూన్ డైమండ్లు"
ఇతర డైమండ్లకంటె మేలైనవి.
ఏ. సుబ్బరాయులుచెట్టి,
షరాఫ్ మర్చంట్,
బిగ్ బజార్ స్ట్రీట్, తిరుచినాపల్లి.
మరాపు లందరివద్ద దొరకును.

'కల్పక' బట్టల సబ్బు
"పరిశుభ్రతను మించిన భాగ్యంలేదు."
"కల్పక స్పెషల్ సబ్బు"తో ఉతికి మీ బట్టలను పరిశుభ్రపరచండి.
నాణ్యమయిన కల్పకసబ్బు అందరికీ ఇష్టమయినది.
KALPAKA OIL MILLS, LTD.,
Edacochi P. O. (Cochin)

లకోటా ప్రశ్నలు

5 ప్రశ్నలు వ్రాసి కవరులో యుంచి సీల్లువేసి పంపిన దేవీమహిమచే ఫలితములు వ్రాసి మీసీళ్ల కవరుసహా పంపుటకు రు 1/12/- నవగ్రహ వశీకరణయంత్రము రు. 3-8-0 లు. పండిత నేమాని సోమేశం శర్మ, కాకినాడ.

ప్రకటన
సూర్యాలు ఆఫ్ ఆర్ట్సు అండ్ క్రాఫ్ట్సు, మదరాసు.
ఈ స్కూలులో ప్రవేశముకు దరఖాస్తులు తీసికొనుతేదీ 1944 ఆగస్టు 10 వరకు హెచ్చింపబడినది.
ప్రిన్సిపాల్.



ఈ రెండింటిలో మీకేది కావాలి?



రైతు! యిప్పుడు తమశక్తిని మించి పనిచేస్తున్నాయి, అటు తీరిపి లేకుండా ఆహారపదార్థాలను రవాణా చేస్తూ. సమంగా అన్ని ప్రాంతాలకూ పంపిణీ చేస్తూ. ఇటు ప్రయాణీకులకు యుద్ధానికి పూర్వము వున్న సౌకర్యాల నన్నింటిని సమకూర్చాలంటే రైళ్ళకు సాధ్యపడదు. ప్రజలకు వీటిలో ఏదో కొంతటి సమకూర్చు తుండేగాని, రెండూ కావాలంటే సాధ్యపడదు. నిజానికి జీవితావసరములైన తిండి, బట్ట, బొగ్గులు మొదలైనవి ప్రయాణాలు దెయ్యడం కంటె ముఖ్యమైనవి. ఆహారధాన్యాలకు కొరతవున్న ప్రాంతంలో మీరు ఎన్నడయినా వుండివుంటే, అన్నమో రామచంద్రా అనే అభాగ్యులు వేలకొలది మణుగుల ధాన్యాదులను మోసుకు వెళ్ళే ఈ రైళ్ళకోసం ఎంత ఆతృతగా చూస్తూవుంటారో మీకు తెలిసివుండేది.

అవును, ప్రయాణాలు అంతగా ముఖ్యంకాదు. అందుచేత, ప్రయాణపు రైళ్ళస్థానే ఆహారధాన్యాలను మోసుకు వెళ్లే రైళ్లు వచ్చాయి. అందుచేతనే ఈ రోజులలో రైళ్లలో జనం క్రిక్కిరిసి వుండి యిబ్బందిపడడానికి కారణం. కాబట్టి, రైళ్లు తమ ముఖ్యమైన విధిని నెరవేర్చాలని మీరు కోరినట్లయితే, మీరు ఇల్లదగ్గరనే వుండిపోతారి.

ప్రయాణాలు తగ్గించండి
AAA 682. T. G.

Edited, Printed & Published by S.Sambhu Prasad at the Andhra Patrika Press, 7, Thambu Chetty St, Madras.